




# ప్రజావీక్షణం

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

PJV ప్రజా వీక్షణం టీవి

Subscribe

www.prajaveekshanam.in  సంపుటి:16  సంచిక :272  26 బుధవారం ఆగస్టు 2026  పేజీలు : 08  వెల:రూ.2/-

Published from : Vijayawada, Krishna, Guntur, Kakinada, Vishakhapatnam, Vijayanagaram, Prakasham, Kadapa, Kurnool, Tirupathi, Anantapur, East Godavari, West Godavari





## ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి...

- విద్యార్థుల జీవితాలతో ఆటలొద్దు...
- సిఎం రేవంత్‌కు బాధ్యతారాహిత్యం కూడదు
- బిజెపి సభలో ఎంపి ఈటలె రాజేందర్ విమర్శలు
- స్వల్పంగా దెబ్బతిన్న రామచంద్ర రావు ఆరోగ్యం

హైదరాబాద్,ఆగస్టు 25( ప్రజా వీక్షణం ):

20 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడొద్దని అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి అంటే అర్థం ఏంటో తెలుసా అని ప్రశ్నించారు. ...మిగతా 2 లో...

# న్యాయపరమైన చిక్కులు లేకుండా నిర్వహణ

- అధికారుకు సిఎం రేవంత్ ఆదేశం
- త్వరత్వరగా మూసీ ...భూసేకరణ...



హైదరాబాద్,ఆగస్టు 25( ప్రజా వీక్షణం ):

“ మూసీ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణను వేగవంతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ల్యాండ్ పూలింగ్‌పైన స్పష్టమైన విధానం రూపొందించుకోవాలన్నారు. మూసీ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఎఫ్టీఎల్, బఫర్ జోన్, అసైన్డ్ భూముల సేకరణ కోసం స్పష్టమైన విధానం తయారు చేసుకోవాలని సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా చూడాలన్నారు. మూసీ ప్రాజెక్టు ఫేజ్ 2కి వీలైనంత త్వరగా టెండర్‌లను పిలవాలని తెలిపారు. ప్రాజెక్ట్‌లకు అతి తక్కువ వడ్డీకి వచ్చే రుణాలపైన మునిసిపల్ కమిషనర్‌లు దృష్టి సారించాలని సీఎం తెలిపారు. టీడీఆర్‌పై ప్రతి వారం సమీక్ష జరగాలని చెప్పారు. మంచిరేవుల ఓంకారేశ్వరస్వామి ఆలయం టెండర్లు తక్షణం పిలవాలని ఆదేశించారు. కొత్వాల్ గూడా బర్డ్స్ పార్క్‌కు మరింత ప్రచారం కల్పించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. త్వరగా పనులు జరిగేలా చూడాలన్నారు. పనుల్లో ఆలస్యం తగదని, నిర్ణీత సమయంలోగా ప్రాజెక్టుల పూర్తికి ముందుకు సాగాలని అన్నారు. హెచ్ఆర్‌డి బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి సీఎం కార్యదర్శి మాణిక్ రాజ్, హెచ్ఎండిఎ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి, సైబరాబాద్ కమిషనర్ సృజన, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈ.వి. నరసింహా రెడ్డి, ఎంఆర్డీసీఎల్ జేఎండీ గౌతమి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ”



## సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

- ఎందుకు అమెరికా పర్యటనో వివరంగా చెప్పాలి
- మేయర్ మమ్దానీని ఎందుకు కలవాలనుకున్నారో చెప్పాలి
- నిబంధనల మేరకే కేంద్ర విదేశాంగశాఖ నిర్ణయాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్25( ప్రజా వీక్షణం ):

అమెరికా పర్యటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. రాజకీయ కారణాలతోనే తన యూఎస్ పర్యటనను కేంద్రం అడ్డుకుందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను కిషన్ రెడ్డి తోసిపుచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలో ఆయన స్పందించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అని కొట్టిపారేశారు. అనుమతులు లేకుండా ఎందుకు విదేశీ పర్యటనకు వెళ్లారంటూ తెలంగాణ సీఎంను ఆయన సూటిగా ప్రశ్నించారు.

...మిగతా 2 లో...



## కొండా సురేఖ, చిన్నారెడ్డల ఔట్ ?

- ఆ ఇద్దరిపై వేటుకు క్రమశిక్షణ కమిటీ నిర్ణయం
- నివేదికలో కఠిన చర్యలకు సిఫార్సులు
- పిసిసి చీఫ్‌కు నివేదిక అందించిన మల్లు రవి
- కాంగ్రెస్‌లో క్రమశిక్షణ ముఖ్యమని స్పష్టీకరణ
- పార్టీలైన్ దాటితే చర్యలు ఉండాల్సిందేనని వెల్లడి
- కేంద్ర కమిటీ తీసుకునే నిర్ణయాలను బట్టి చర్యలు
- మీడియా సమావేశంలో క్రమ శిక్షణా కమిటీ ఛైర్మన్ మల్లు రవి

హైదరాబాద్,ఆగస్ట్25( ప్రజా వీక్షణం ):

కాంగ్రెస్‌లో రెండు వికెట్లు పడబోతున్నాయి. కాంగ్రెస్ క్రమశిఓణ ఉల్లంఘించిన ఇద్దరు నేతలను ఆయా పదవుల నుంచి తొలగించబోతున్నారు. పిసిసి క్రమశిక్షణా కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు ఉండబో తున్నాయని తెలుస్తోంది. ఈ కక్రమంలో మంత్రి కొండా సురేఖ, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిలపై క్రమశిక్షణ కమిటీ రూపొందించిన నివేదిక పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు అందింది. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి, వైస్ ఛైర్మన్ శ్యామ్ మోహన్ ఈ నివేదికను మహేశ్ కుమార్ గౌడ్‌కు అందజేశారు.

...మిగతా 2 లో...



## ఫీజులే చెల్లించరు... విదేశీ విద్య ఎలా వస్తుంది

- లక్షలాది విద్యార్థుల మానసిక క్షోభ అర్థం కావడం లేదా
- ఫీజు చెల్లింపుల సిఎం రేవంత్ రెడ్డిపై బండి విమర్శలు



హైదరాబాద్,ఆగస్టు 25( ప్రజా వీక్షణం ):

ఫీజు రీయింబర్స్‌మెంట్‌కే దిక్కులేదని.. విదేశీ విద్యను అందిస్తానంటే నమ్మేదెలా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. ఫీజు బకాయిలు అందక ఉన్న కాలేజీలే మూత పడుతున్నాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత విద్యా సంస్థలను రప్పిస్తాననడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. ...మిగతా 2 లో...

## వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

- నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవాలి
- ప్రతి ఒక్కరికి పని కల్పించి ఆదుకోవాలి
- అధికారులను ఆదేశించిన మంత్రి సీతక్క



హైదరాబాద్,ఆగస్టు 25( ప్రజా వీక్షణం ):

రాష్ట్ర వ్యాప్తంగా వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలని మంత్రి సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. మొక్కలు నాటిన విధంగానే.. నాటిన మొక్కల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

...మిగతా 2 లో...

## పల్లె పల్లెకు ప్రజాపాలన.. పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమం

- గ్రామాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్
- బిఆర్ఎస్ పాలనలో రేషన్ కార్డులకు దిక్కేలేదని విమర్శ

2 లో





## తెలంగాణ మోడల్‌లో కులగణన

- జనగణనలో కులగణన విధానం సరిగా లేదు
- ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు
- ప్రధాని మోడీకీ రాహుల్, ఖర్గేల లేఖ





న్యూఢిల్లీ,ఆగస్టు 25( ప్రజా వీక్షణం ):

“ జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ...మిగతా 2 లో... ”

## భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

- గడ్కరీ వ్యాఖ్యలతో రాజకీయ కలకలం
- కేంద్రంలో కొత్త తరానికి అవకాశం ?

న్యూఢిల్లీ,ఆగస్టు 25( ప్రజా వీక్షణం ):

కేంద్ర మంత్రిమండలిలో మార్పులు చేర్పులపై గత కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న వేళ కేంద్రమంత్రని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు రాజకీయకాకను రేపుతున్నాయి. యువతరానికి బాధ్యతలు అప్పగించాల్సన సమయం వచ్చిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ మేరకు మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గడ్కరీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. నేను చేయాలనుకున్నంత కాలం పనిచేశాను. ప్రస్తుతం నేను మునుపటిలా పనిచేయలేకపోతున్నా. ప్రజాపనుల్లో ప్రమేయం తగ్గిపోయింది. ఆ పనిని కొత్త తరాలకు అప్పగించాలి. కొత్తవారికి సీనియర్లు మార్గనిర్దేశం చేస్తున్నారు. ...మిగతా 2 లో...

# కొండా సురేఖ, చిన్నారెడ్డల ఔట్ ?

మొదటిపేజీ తరువాయి

కొండా సురేఖ, చిన్నారెడ్డిపై చర్యలకు కమిటీ సిఫార్సు చేసినట్లు సమాచారం. కుమార్తె సుస్మిత వ్యాఖ్యలను సురేఖ ఖండించాల్సిందని కమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది. మొత్తంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కి క్రమశిక్షణా కమిటీ సమర్పించిన నివేదిక రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. బీసీ సంక్షేమ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డిలను వారి పదవుల నుంచి తక్షణమే తప్పించాలని కమిటీ తన నివేదికలో స్పష్టంగా సిఫార్సు చేసినట్లు సమాచారం. వీరిద్దరి వైఖరి, వివాదాస్పద వ్యాఖ్యలు , శైలి వల్ల పార్టీకి మాత్రమే కాకుండా, అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజల్లో తీవ్ర చెడ్డపేరు వస్తోందని కమిటీ తన నివేదికలో కుండబద్దలు కొట్టింది. సీనియర్ నాయకులుగా ఉండి పార్టీ రహితమైన, వివాదాస్పద రీతిలో ప్రవర్తించడం వల్ల ప్రభుత్వ ఇమేజ్ దెబ్బతింటోందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. పదవుల నుంచి తొలగించాలని సిఫార్సు.. అధిష్టానం నిర్ణయంపై ఉత్కంఠ ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఐక్యతను కాపాడటానికి, ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని క్రమశిక్షణా కమిటీ అభిప్రాయపడింది. అందుకే మంత్రి కొండా సురేఖను మంత్రివర్గం నుంచి తొలగించాలని, అలాగే చిన్నారెడ్డిని ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తప్పించాలని సిఫార్సు చేస్తూ ఉన్నత స్థాయికి నివేదికను పంపినట్లు తెలుస్తోంది. క్రమశిక్షణా కమిటీ ఇచ్చిన ఈ కీలక నివేదిక కాంగ్రెస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారగా, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ అధిష్టానం ఏ విధమైన కఠిన నిర్ణయం తీసుకుంటారోనన్న ఉత్కంఠ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో నెలకొంది. నివేదిక సమర్పించిన అనంతరం గాంధీభవన్‌లో క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణ ఆధారంగా పీసీసీ అధ్యక్షుడికి నివేదిక ఇచ్చామని చెప్పారు. కాంగ్రెస్ గౌరవాన్ని దెబ్బతీసే పనులు ఎవరూ చేయొద్దని.. వచ్చే ఎన్నికల్లో పార్టీకి నష్టం కలిగేలా ఎవరూ మాట్లాడవద్దన్నారు. అన్ని అంశాలపై అధ్యయనం చేసి సమగ్ర నివేదిక ఇచ్చాం. హద్దులు దాటిన నేతలందరికీ స్పష్టమైన హెచ్చరిక ఇవ్వాల్సిన అవసరం ఉంది. క్రమశిక్షణా చర్యలు కఠినంగా ఉండాలని నివేదిక ఇచ్చాం అన్నారు. అందులో ఏముందో ముందే చెబితే అధిష్ఠానం నుంచి నాకు నోటీసులు వస్తాయి. పార్టీ అంతర్గత వ్యవహారాలను ఎవరూ బయటపెట్టొద్దని ప్రధానంగా నివేదికలో పేర్కొన్నాం. కొండా సురేఖ, చిన్నారెడ్డి వ్యక్తిగతంగా కలవలేదు. గాంధీభవన్‌లో వివరణ లేఖ ఇచ్చి వెళ్లారు. ఈ నివేదికను సీఎం రేవంత్‌కు ఇవ్వలేదు. పార్టీకి సంబంధించిన విషయం కాబట్టి పీసీసీ అధ్యక్షుడికి అందజేశాం. ఈ విషయంలో ఊహాజనిత అంశాలు ప్రచారం చేయొద్దని మల్లు రవి అన్నారు. అయితే కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పీసీసీ అధ్యక్షుడికి సమర్పించిన నివేదికలో క్రమశిక్షణ కమిటీ పలు సిఫార్సులు చేసినట్లు సమాచారం. పార్టీ నియమాలను కొండా సురేఖ ఉల్లంఘించడం ఇది మూడోసారి. ఇంకా ఉపేక్షిస్తే పార్టీకి తీరని నష్టం వాటిల్లుతుందని, సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించాలని సిఫార్స్ చేసినట్లు తెలుస్తోంది. సీనియర్ నేతగా ఉన్న చిన్నారెడ్డి పార్టీలో సుదీర్ఘకాలం ఎన్నో పదవులు అనుభవించారు. క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గానూ పనిచేశారు. ఆయన కూడా పార్టీకి నష్టం కలిగించేలా మాట్లాడారు. క్యాబినెట్ ర్యాంకు పదవిలో ఉన్న చిన్నారెడ్డిని కూడా ఆ పదవి నుంచి తొలగించాలని క్రమశిక్షణ కమిటీ సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. కమిటీ నివేదిక నేపథ్యంలో ఈ ఇద్దరు నేతలపై కాంగ్రెస్ పార్టీ తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిపై పూర్తి అంశాలతో నివేదికను పొందుపరిచి టీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్‌కు అందజేశారు. దీనిని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కు పంపారని తెలిపారు. మంగళవారం వీరిపై మీడియాలో వచ్చిన కథనాలను చూసి ఓ అంచనాకు వచ్చామని మల్లు ర వి పేర్కొన్నారు. అలాగే గత విషయాలను కూడా పరిగణలోకి తీసుకున్నామని వివరించారు. ఈ నివేదికను ఏఐసీసీ చీఫ్, పార్టీ జనరల్ సెక్రటరీకి కూడా పంపిస్తారని అన్నారు. కాంగ్రెస్ హై కమాండ్ ఆదేశాల మేరకు వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో నాయకులు, క్యాడర్‌కు ఒక మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నామని మల్లు రవి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కమిటీలో క్రమశిక్షణ ప్రధానమైనదని పేర్కొన్నారు. క్రమశిక్షణపైనే పార్టీ గౌరవం ఆధారపడి ఉంటుందన్నారు. ఆ గౌరవం ఉంటేనే మళ్ళీ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. పార్టీపై నెగెటివ్ అభిప్రాయాన్ని కలిగించకుండా ఉండాలంటే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. అధిష్ఠానం దీనిపై సమీక్షించి ఏ నిర్ణయం తీసుకున్నా, ఆ వివరాలను మీడియా ద్వారా వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు.

# ఫీజులే చెల్లించరు...

## విదేశీ విద్య ఎలా వస్తుంది

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లక్షలాది మంది విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభ సీఎంకు పట్టదా అని నిలదీశారు. 'సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు.. విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కనిపించడం లేదా? ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను బెదరించడం తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమిటన్నారు. ఫీజు రీయింబర్స్ బకాయిల వల్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా? ఇందిరమ్మ రాజ్యమంటే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? వన్ టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది?' అంటూ బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. మామిలిచ్చి మోసం చేయడంలో బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతున్నారని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే బీజేపీ స్టేట్ చీఫ్ రాంచంద్రరావు 'ఫీజు బకాయి- బీజేపీ లడాయి' దీక్ష చేపట్టారని చెబుతూ.. ఆయన 'దీక్ష'కు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారన్నారు. రాంచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేదాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# వనమహోత్సవ లక్ష్యాన్ని చేరుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ప్రతి మొక్కను సంరక్షిస్తూ వందశాతం మనుగడ సాధించాలని చెప్పారు. నాటిన మొక్కలకు క్రమం తప్పకుండా నీటిని అందించాలని సూచించారు. వన మహోత్సవం లక్ష్యాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో గ్రామీణ అభివృద్ధి శాఖపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ దివ్య, స్పెషల్ కమిషనర్ శ్రీలక్ష్మి, జిల్లా సీఈవోలు, డీఆర్డీవోలు, డీపీవో, అడిషనల్ డీఆర్డీవోలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశంచేశారు. ఉపాధి హామీ పనులు, పంట కుంటల నిర్మాణం, మహిళా సంఘ భవనాల నిర్మాణం, నూతన చేయూత పెన్షన్ల మంజూరుపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇచ్చిన టా÷-గ్గ÷ట్‌లో 86శాతం మొక్కలు నాటామని తెలిపారు. 6.18 కోట్ల మొక్కలు నాటి లక్ష్యాన్ని నిర్దేశిరచుకుని 5.32 కోట్ల మొక్కలను నాటినట్లు వెల్లడించారు. ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాలు, విద్యార్థులు, యువతను భాగస్వాములను చేయాలని దిశానిర్దేశర చేశారు. మొక్కలకు రక్షణ కంచెలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని తెలిపారు. అవెన్యూ ప్లాంటేషన్లలో ఫెన్సింగ్ పటిష్ఠంగా ఉండేలా చూడాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి కూలీకి పని అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు. కూలీలకు వారి నివాస ప్రాంతానికి సమీపంలోనే ఉపాధి కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో తగినంత పనుల షెల్ఫ్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఔటఓ÷ూ హాజరును ప్రతిరోజూ పర్యవేక్షించాలని మార్గనిర్దేశర చేశారు. కూలీల సమీకరణ బాధ్యతను క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టంగా అప్పగించాలని నిర్దేశిరచారు. మంజూరైన అన్ని ఫార్మ్ పాండ్ల పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఉపాధితో పాటు నీటి సంరక్షణకు శాశ్వత ఆస్తులుగా అభివృద్ధి చేయాలని మంత్రి సీతక్క సూచించారు. తక్కువ పనితీరు ఉన్న జిల్లాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. స్పష్టమైన లక్ష్యాలు నిర్దేశిరచి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఉపాధి పనులతో పాటు నీటి సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఆదివాసి గిరిజన ఏజెన్సీ ప్రాంతాల్లో చెక్ డ్యాముల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని నిర్దేశిరచారు. ఫార్మ్ పాండ్లు, ఇతర నీటి సంరక్షణ పనులను వేగంగా ప్రారంభించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి, నీటి సంరక్షణ, జీవనోపాధి ఆస్తుల సృష్టి ఏకకాలంలో జరగాలని చెప్పారు. ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# తెలంగాణ మోడల్‌లో కులగణన

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు - నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందిం చాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అంతం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రపన్నిందని, దీనిలో భాగంగానే కేంద్రానికి చెందిన వివిధ శాఖాల్లో ఖాళీగా ఉన్న 8.2లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడంలేదని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. మంత్రిత్వ శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులపై మీడియా నివేదికను ఉటంకిస్తూ విమర్శలు సంధించారు. '2015లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 4.21లక్షల ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి. 2024కు వాటి సంఖ్య 8.24 లక్షలకు చేరాయి. రైల్వేల్లో 2.40లక్షలు, కేంద్ర హోంశాఖ పరిధిలో 1.10 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను రద్దు చేశారు. ఇవికాక రక్షణ రంగంలో 2.41 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖర్గే తెలిపారు. ఒప్పంద ఉద్యోగులు 19శాతం నుంచి 49శాతానికి పెరిగారని వెల్లడించారు. ఇది ఒక్క ఉపాధి సమస్య మాత్రమే కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన సామాజిక న్యాయం అంశం కూడా ఇమిడి ఉందని పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో యువ భారతీయుల జీవితాలను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయసు గల 8.7 కోట్ల మంది యువత చదువులు, ఉపాధికి దూరమయ్యారని, వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలూ అందడంలేదన్నారు. నీతిఆయోగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగుల శాతం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ విమర్శించారు.

# సిఎం రేవంత్ యూఎస్ పర్యటనపై వివరణ ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి.. స్థాయికి తగినట్లుగా ఈ పర్యటన లేదని తెలిపారు.ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనపై తాము కొత్తగా నిబంధనలు పెట్టలేదని గుర్తు చేశారు. స్వాతంత్య్రం నుంచి ఉన్న నిబంధనలే తాము అమలు చేశామని స్పష్టం చేశారు. ఇది సాధారణ ప్రక్రియ.. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. భారత్‌పై విషం చిమ్మే వ్యక్తి న్యూయార్క్ మేయర్ మామ్దానీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కానున్నారంటూ వార్తలు వచ్చాయని వివరించారు. ప్రధాని మోదీని టెర్రరిస్ట్ అని న్యూయార్క్ మేయర్ వ్యాఖ్యనించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మామ్ధానీను ఎందుకు కలుస్తున్నారో.. సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గతంలో తన విదేశీ పర్యటనను కూడా కేంద్ర విదేశాంగ శాఖ నిరాకరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. మన దేశ ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విదేశాంగ శాఖ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడ్డారు. గుజరాత్ సీఎంకు యూఎస్ పర్యటనకు అనుమతి ఇచ్చి.. తమకు అనుమతి ఇవ్వలేదని సీఎం రేవంత్ వాదించడం వితండవాదమని పేర్కొన్నారు. నరేంద్ర మోదీ సీఎంగా ఉన్నప్పుడు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన విదేశీ పర్యటనను నిరాకరించిందని చెప్పారు. అయితే సీఎం రేవంత్ రెడ్డికి హార్వర్డ్ బిజినెస్ కోర్సు చదివేందుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రుల విదేశీ పర్యటనలను కూడా గతంలో రద్దు చేసిందని చెప్పారు. కుల గణన అంశంలో తెలంగాణ ప్రభుత్వం ఫెయిల్యూర్ అయిందని తెలిపారు. హైదరాబాద్‌లో 20 శాతం ఇళ్లలో కులగణన జరగలేదని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి కుల గణనపై అవగాహన లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఎద్దేవా చేశారు.

# ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి...

మొదటిపేజీ తరువాయి

నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గురించి ఆలోచించాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిదేనని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. 'ఫీజు బకాయి - భాజపా లడాయి' పేరుతో భాజపా చేపట్టిన కార్యక్రమంలో ఈటల పాల్గొని మాట్లాడారు. సీఎం ఒకసారి రాష్ట్రంలోని విద్యార్థుల పరిస్థితి గురించి ఆలోచించాలన్నారు. 20లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తును కాపాడే బాధ్యతను భాజపా తీసుకుందని పేర్కొన్నారు. 'నా విద్యార్థులు, నా యువత క్వాలిటీగా ఉండాలి.. ఆరోగ్యవంతులుగా ఉండాలి' అని కలలు కంటున్న నాయకుడు నరేంద్ర మోదీ అని వివరించారు. పేద తల్లిదండ్రుల పిల్లలు కూడా గొప్పగా చదువుకొని డాక్టర్లు, ఇంజనీర్లు, అడ్వకేట్లు, ఉన్నతాధికారులు కావాలని కలలు కంటున్నారని, అదే నిజమైన తెలంగాణ అభివృద్ధిగా పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం రామచందర్ రావు చేస్తున్న ఈ 48 గంటల దీక్షకు బీజేపీ అండగా ఉందన్నారు. ఫీజుల బకాయిలు చెల్లించే వరకు.. తెలంగాణ విద్యార్థులకు న్యాయం జరిగే వరకు భాజపా పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నిరాహార దీక్ష చేస్తున్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అస్వస్థతకు గురయ్యారు. రామచందర్ రావును పరీక్షించిన వైద్యులు.. బీపీ 90/60గా ఉన్నట్లు తెలిపారు.'ఫీజు బకాయి-భాజపా లడాయి' పేరుతో భాజపా నేతలు రెండో రోజు నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. రామచందర్ రావు దీక్షకు మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపల్లి వెంకట రమణారెడ్డి, పాయల్ శంకర్, రామారావు పటేల్ పలువురు భాజపా నేతలు మద్దతు తెలిపారు.

# భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

మొదటిపేజీ తరువాయి

నేను గత 30 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నాను. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను.అవార్డులూ అందుకున్నాను అని గడ్కరీ గుర్తుచేసు కున్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. భవిష్యత్‌లో అభివృద్ధి పనుల సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. మహారాష్ట్రలో ప్రతి ఆదివాసీ గ్రామానికి విద్యుత్ సదుపాయాన్ని కల్పించడమే తన లక్ష్యమన్నారు. త్వరలోనే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు కేంద్రమంత్రి రామ్‌దాస్ అఠవాలే వెల్లడించిన సంగతి తెలిసిందే. భాజపా, మిత్రపక్షమైన ఎన్‌సీపీకి చెందిన కొత్త వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. సంస్థాగతంగానూ భాజపాలో భారీ మార్పులు జరిగిన సంగతి తెలిసిందే. మరోవైపు.. 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న నితిన్ గడ్కరీ ఆ విషయంలో విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ20 పెట్రోల్‌తో తన కుటుంబం లబ్ది పొందుతోందంటూ పలువురు నెటిజన్లు ఆన్‌లైన్‌లో డీప్‌ఫేక్ వీడియోలు, పోస్టులు పెడుతున్నారని బాంబే హైకోర్టును కూడా ఆశ్రయించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తల వేళ గడ్కరీ మాటలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ.. దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని గుర్తు చేసుకున్నారు. గతంలో పార్టీ, ప్రభుత్వం కోసం విస్తృతంగా పని చేశానని.. ఇప్పుడు తన చురుకైన పాత్రను క్రమంగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు బాధ్యతలు అప్పగించి, వారు పని చేసే అవకాశాన్ని కల్పించాలన్న అభిప్రాయాన్నీ ఆయన వ్యక్తం చేశారు. ఇకపై తీవ్రమైన పాలనాపరమైన ఒత్తిళ్ల కంటే సామాజిక సంక్షేమం, గిరిజన ప్రాంతాలు, రైతుల శ్రేయస్సుపైనే దృష్టి సారిస్తానంటూ నితిన్ గడ్కరీ సంకేతాలు ఇచ్చారు. మహారాష్ట్రలో ఏ గిరిజన గ్రామమూ విద్యుత్ సౌకర్యానికి దూరంగా ఉండకూడదన్న లక్ష్యాన్నీ గడ్కరీ ప్రస్తావించారు. 'చేసినంత కాలం చేశాను.. ఇప్పుడు కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి' అని అన్నారు. గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు బీజేపీలో జరుగుతున్న తరాల మార్పుపై మరోసారి చర్చకు దారితీశాయి. ఇటీవల పార్టీ సంస్థాగత స్థాయిలో చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో కేంద్ర మంత్రి తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.




# పల్లె పల్లెకు ప్రజాపాలన..

## పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమం

మొదటిపేజీ తరువాయి

సిద్దిపేట,ఆగస్టు 25( ప్రజా వీక్షణం ):

బీఆర్ఎస్ పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా అర్హులకు అందలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం సైదాపూర్ మండలంలోని పలు గ్రామాలలో 'పల్లె పల్లెకు ప్రజాపాలన.. పల్లె పల్లెకు పొన్నం' కార్యక్రమంలో భాగంగా సర్వాయిపేట, పెరిక పల్లి, గొల్లగూడెం, ఆకునూరు, వెంకటేశ్వర్ల పల్లి గ్రామాలలో పర్యటించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే దిశగా ఈ కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు. ప్రజా పాలనలో రైతు సంక్షేమంతో పాటు, రాష్ట్రంలో అనేక వినూత్న పథకాలను అమలు చేస్తూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు, పేదలకు సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పంటి కార్యక్రమాలను చేపడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతంగా పనిచేస్తుందన్నారు.అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపై సమీక్షించి, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం జరిగింది. అర్హులైన లబ్దిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. గ్రామంలో 8 ఇందిరమ్మ ఇళ్లు పూర్తవడం, రైతులకు రుణమాఫీ, రైతుభరోసా, రైతుబీమా, గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాల ద్వారా లబ్ది చేకూరడం జరిగింది. గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు, తాగునీరు, వాటర్ ఎ÷-లాంట్, పంచాయతీ భవనం తదితర సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని అధికారులకు సూచించడం జరిగింది. జలసిరి కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, రైతులు ఆరుతడి పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెట్టాలని సూచించడం జరిగింది. వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి సంరక్షించాలని పిలుపునివ్వడం జరిగింది. గొల్లగూడెం గ్రామాభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో సర్పంచులు స్వరూప, బాబిత, మౌనిక, స్వతంత్ర, చంద్రయ్య, మండల డివిజన్ జిల్లా స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

26 బుధవారం ఆగస్టు 2026



www.prajaveekshanam.in

# సంపాదకీయం

## చెరువులు కబ్జా చేస్తే.. నగరానికి ముప్పు తప్పదు

### నగర అభివృద్ధి పేరుతో ప్రకృతి వనరుల విధ్వంసం.. రేపటి తరాలకు పెను ప్రమాదం

నగరం విస్తరిస్తోంది. ఆకాశహర్మ్యాలు పెరుగుతున్నాయి. కొత్త కాలనీలు వెలుస్తున్నాయి. రహదారులు విస్తరిస్తున్నాయి. అభివృద్ధి పరుగులు పెడుతున్నా.. ఆ అభివృద్ధికి మూలాధారమైన ప్రకృతి వనరులు మాత్రం కనుమరుగవుతున్నాయి. ముఖ్యంగా చెరువులు, కుంటలు, నాలాలు ఆక్రమణలకు గురవుతుండటం నగర భవిష్యత్తుపై తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఒకప్పుడు ప్రతి ప్రాంతంలోనూ చెరువులు, కుంటలు ఉండేవి. వర్షం పడితే ఆ నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచేవి. భారీ వర్షాలు వచ్చినప్పుడు వరద నీటిని నిల్వ చేసి జనావాసాలకు రక్షణగా నిలిచేవి. కానీ కాలక్రమేణా వాటి చుట్టూ అక్రమ నిర్మాణాలు పుట్టుకొచ్చాయి. చెరువు పరిధులు క్రమంగా కుంచించుకుపోయాయి. నీటి ప్రవాహ మార్గాలు మూసుకుపోయాయి. ఫలితంగా వర్షం పడితే నీరు వెళ్లే దారి లేక రహదారులు, కాలనీలు, ఇళ్లు ముంపునకు గురవుతున్నాయి.

**చెరువు అంటే ఖాళీ స్థలం కాదు..!!**

చెరువు భూమిని ఖాళీ స్థలంగా చూడటం అత్యంత ప్రమాదకరమైన ఆలోచన. అది నగరానికి సహజమైన డ్రైనేజీ వ్యవస్థలో ఒక కీలక భాగం. చెరువు పరిధిలోని ప్రతి అడుగు భూమికి ఒక పర్యావరణ విలువ ఉంటుంది. నీటిని నిల్వ చేయడం, భూగర్భ జలాలను పెంచడం, వరద ప్రభావాన్ని తగ్గించడం, పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలను నియంత్రించడం వంటి అనేక విధులను చెరువులు నిర్వహిస్తాయి. అలాంటి చెరువులను పూడ్చి నిర్మాణాలు చేపడితే.. ప్రకృతితో మనమే ఘర్షణ పడుతున్నట్లే. వర్షపు నీటిని అడ్డుకునే ప్రతి నిర్మాణం చివరకు ఆ నీటిని మరో మార్గంలోకి మళ్లిస్తుంది. ఆ మార్గం మనిషి నిర్మించిన రోడ్డు కావచ్చు.. ఇల్లు కావచ్చు.. కాలనీ కావచ్చు. అందుకే వరదలు సంభవించినప్పుడు బాధితులను నిందించడం కంటే.. వరద నీటి సహజ మార్గాలను మనమే ఎక్కడెక్కడ మూసేశామో ఆలోచించాల్సిన అవసరం ఉంది.

**కబ్జాదారులపై కఠిన చర్యలు తప్పనిసరి...**

చెరువుల పరిరక్షణలో ప్రభుత్వాలు, మున్సిపల్ సంస్థలు, రెవెన్యూ, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ప్రతి చెరువుకు సంబంధించిన అసలు విస్తీర్ణం, ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, నీటి ప్రవాహ మార్గాలను స్పష్టంగా గుర్తించాలి. వాటిని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పారదర్శకంగా నమోదు చేయాలి.కేవలం కాగితాలపై హద్దులు నిర్ణయించడం సరిపోదు. ఆ హద్దులు నేలపై అమలవుతున్నాయా లేదా అన్నది నిరంతరం పర్యవేక్షించాలి. అక్రమ నిర్మాణాలు ప్రారంభ దశలోనే అడ్డుకోవాలి. ఏళ్ల తరబడి నిర్మాణం పూర్తయిన తర్వాత చర్యలు తీసుకోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు, ప్రభుత్వానికి న్యాయపరమైన చిక్కులు, ఖజానాకు అదనపు భారం ఏర్పడుతుంది.చెరువు కబ్జా చేసే వ్యక్తి ఎంత ప్రభావవంతుడైనా చట్టం ముందు సమానమే అన్న సందేశం వెళ్లాలి.

**చెరువుల రక్షణలో ప్రజల పాత్ర కూడా కీలకమే...**

కేవలం ప్రభుత్వాలే చెరువులను కాపాడలేవు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, పర్యావరణ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు కూడా బాధ్యత తీసుకోవాలి. తమ ప్రాంతంలోని చెరువులు ఆక్రమణకు గురవుతున్నాయా? నాలాలు మూసివేస్తున్నారా? నీటి ప్రవాహ మార్గాలను అడ్డుకుంటున్నారా? అనే విషయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.చెరువు చుట్టూ చెత్త వేయడం, మురుగునీటిని వదలడం, వ్యర్థాలతో పూడ్చడం కూడా ఒకరకమైన ఆక్రమణే. చెరువును కాపాడటం అంటే కేవలం దాని భూమిని కాపాడటం కాదు.. దాని నీటి నాణ్యతను, ప్రవాహాన్ని, పర్యావరణాన్ని కాపాడటం కూడా.

**అభివృద్ధి కావాలి.. కానీ ప్రకృతిని బలి ఇచ్చి కాదు...**

నగరానికి రహదారులు కావాలి. ఇళ్లు కావాలి. పరిశ్రమలు కావాలి. మౌలిక వసతులు కావాలి. కానీ ఇవన్నీ ప్రకృతి సమతుల్యతను ధ్వంసం చేసి నిర్మించకూడదు. అభివృద్ధి ప్రణాళికల్లో చెరువులు, కుంటలు, నాలాలకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి.ఈరోజు ఒక చెరువును పూడ్చి వంద ఇళ్లు నిర్మిస్తే అది అభివృద్ధిగా కనిపించవచ్చు. కానీ రేపు అదే ప్రాంతం భారీ వర్షానికి మునిగితే ఆ నష్టం ఎవరు భరిస్తారు? ప్రజల ప్రాణాలు, ఆస్తులు కోల్పోయిన తర్వాత పరిహారం ఇవ్వడం కంటే.. ముందుగానే ప్రకృతి వనరులను కాపాడటం ప్రభుత్వానికి, సమాజానికి మేలు.

**రేపటి నగరాన్ని నిర్ణయించేది.. ఈరోజు తీసుకునే నిర్ణయాలే**

వాతావరణ మార్పులు, అనూహ్యమైన భారీ వర్షాలు, పెరుగుతున్న జనాభా నేపథ్యంలో భవిష్యత్ నగరాలకు నీటి నిర్వహణ అత్యంత కీలకంగా మారుతోంది. ఈ పరిస్థితుల్లో ఉన్న చెరువులను కూడా కోల్పోతే నగరాలపై ముంపు ముప్పు మరింత పెరిగే అవకాశం ఉంది.అందుకే ఇప్పటికైనా సమగ్ర చెరువుల పరిరక్షణ విధానం అవసరం. ఆక్రమణలకు గురైన చెరువులను గుర్తించి పునరుద్ధరించాలి. మూసుకుపోయిన నాలాలను పునరుద్ధరించాలి. చెరువులకు వచ్చే నీటి మార్గాలను కాపాడాలి. చెరువు భూముల్లో కొత్త నిర్మాణాలకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలి. ఇప్పటికే ఉన్న అక్రమ నిర్మాణాల విషయంలో చట్టబద్ధమైన, పారదర్శకమైన చర్యలు చేపట్టాలి.ప్రకృతి మనకు ఎన్నో హెచ్చరికలు ఇస్తోంది. ప్రతి భారీ వర్షం ఒక సందేశాన్ని చెబుతోంది. నీటికి దారి ఇవ్వకపోతే.. నీరే తన దారిని వెతుక్కుంటుంది. ఆ దారి మన ఇల్లు మీదుగా కాకుండా.. రహదారి మీదుగా కాకుండా.. చెరువు ద్వారా వెళ్లేలా చేయడం మన బాధ్యత.

చెరువులు ఉంటే నగరానికి నీటి భద్రత ఉంటుంది.

చెరువులు ఉంటే వరదలకు అడ్డుకట్ట ఉంటుంది.

చెరువులు ఉంటే భూగర్భ జలాలు నిలుస్తాయి.

చెరువులు ఉంటే పర్యావరణ సమతుల్యత ఉంటుంది.

కాబట్టి చెరువుల పరిరక్షణను ఒక శాఖ బాధ్యతగా కాకుండా.. నగర భవిష్యత్తుకు సంబంధించిన సామూహిక బాధ్యతగా చూడాలి.

చెరువును కాపాడటం అంటే ఒక నీటి వనరును కాపాడటం కాదు.. ఒక నగరాన్ని కాపాడటం.

కబ్జాలకు చెక్.. చెరువులకు రక్షణ..

అప్పుడే అభివృద్ధికి అర్థం.. నగరానికి భద్రత!

**పీట్ల శివకుమార్ - సీనియర్ జర్నలిస్టు**

## ఇన్ సర్వీస్ టీచర్స్ కి టెట్ మినహాయింపు ఇవ్వాలి : యుటిఎఫ్

**బాపట్ల : ఆగష్టు 25 ( ప్రజా వీక్షణం )**

ఇన్ సర్వీస్ టీచర్లకి టెట్ మినహాయింపు ఇవ్వాలని కోరుతూ బాపట్ల యూటీఎఫ్ జిల్లా శాఖ మంగళవారం నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జె వినయ్ కుమార్ మాట్లాడుతూ.....ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం గా నిరంకుశంగా ప్రవర్తిస్తుంది అన్నారు.కార్యదర్శి అడుగుల శ్రీనివాసరావు మాట్లాడుతూ.....ఒకవేళ పరీక్ష నిర్వహిస్తే ఆఫ్లైన్లో పెట్టాలని, అర్హత మార్కులు తగ్గించాలని అన్నారు.ఇప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్ యూటీఎఫ్ తో చర్చించకుండా విడుదల చేయటం న్యాయబద్ధం కాదన్నారు.ఈ సందర్భంగా జిల్లా యుటిఎఫ్ కోశాధికారి ఎం వెంకటేశ్వర్ రెడ్డి,దెబ్బకుట్టి హరిబాబు,వై వి నారాయణ, బాబుజి రెడ్డి రామకృష్ణ, ఇన కొల్లు పోలీసురావు,వివిధ మండలాల యుటిఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.



## జీలుగుమిల్లిలో చివరి దశకు అన్నా క్యాంటీన్ నిర్మాణం:... ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరిశీలన

**జీలుగుమిల్లి ఆగష్టు 25(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలోని జీలుగుమిల్లి మండల కేంద్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అన్నా క్యాంటీన్ భవన నిర్మాణ పనులను స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మంగళవారం స్వయంగా సందర్శించారు.నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన, అధికారులతో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. ప్రజలకు నిత్యం సేవలందించే ఈ ప్రాజెక్ట్‌లో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా, నాణ్యతా ప్రమాణాలను తూచా తప్పకుండా పాటించాలని స్పష్టం చేశారు. మిగిలిన పనులన్నింటినీ శరవేగంగా పూర్తి చేసి, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.పేద ప్రజలకు నాణ్యమైన, అతి తక్కువ ధరకే పౌష్టికాహారాన్ని అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ అన్నా క్యాంటీన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరి భాగస్వామ్యం ఉండాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.



## చెట్ల పెంపకంతో “ఆరోగ్యం” పదిలం

### - ప్రకాశం స్టేడియంలో మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వనమహోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 25(ప్రజా వీక్షణం):**

చెట్ల పెంపకంతో స్వచ్ఛమైన ఆక్సిజన్ లభిస్తుందని పచ్చదనం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ప్రకాశం స్టేడియంలో మంగళవారం మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనమహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సందర్భంగా పలువురు వాకర్స్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడం భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు.మొక్కను నాటడం ఒక కార్యక్రమం మాత్రమే కాదని దానిని సంరక్షించడం మన సామాజిక బాధ్యత అన్నారు. పట్టణాల్లో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రస్తుతం పెరుగుతున్న కాలుష్యం వాతావరణ మార్పులు ఉష్ణోగ్రతల పెరుగుదల వంటి సమస్యలను ఎదుర్కోవాలంటే పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ప్రతి విద్యాసంస్థ ప్రతి సంస్థ కనీసం కొన్ని మొక్కలను నాటి వాటి బాధ్యతను తీసుకుంటే పచ్చని ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు.మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు మనం అందించే విలువైన బహుమతి అని వారు పేర్కొన్నారు.



ప్రకాశం స్టేడియం పరిసరాలను మరింత పచ్చగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు వాకర్స్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం వాకర్స్ అసోసియేషన్ సభ్యులు వాకర్స్ పాల్గొని మొక్కల సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు యం.ఎస్. ఫణి, సెక్రటరీ మైనేని మోహన్ రావు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ బత్తుల కృష్ణయ్య, ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ పి.వెంకటేశ్వర్ రావు, ప్రొఫెసర్ యర్నం చిన్నప్పయ్యతో పాటు పలువురు వాకర్స్ ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల మొక్కలను నాటారు.

## ఆర్టీసీ కార్మికుల జీవితాలతో చెలగాటం వద్దు

### - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్

### - సమస్యల సాధన కోసం ప్రారంభమైన నిరసన దీక్ష శిబిరం

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 25(ప్రజా వీక్షణం):**

ఆర్టీసీ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ హెచ్చరించారు. పెంచిన భారాన్ని తగ్గించాలని ఉద్యోగ భద్రత కల్పించి ప్రభుత్వం అంగీకరించిన అంశాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక బడ్జెట్ను కేటాయించాలని కోరుతూ కొత్తగూడెం డిపో నందు మంగళవారం స్టాఫ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్ డబ్ల్యూ ఎఫ్) సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్ష శిబిరాన్ని చేపట్టారు. ఈ దీక్ష శిబిరాన్ని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ పరిరక్షణ కోసం ఎస్డబ్ల్యుఎఫ్ సిఐటియు ఆధ్వర్యంలో అనేక సంవత్సరాల నుండి దశల వారి ఉద్యమాలు చేపట్టడం వల్ల కనీస స్థాయిలో ఆర్టీసీ సంస్థను రక్షించుకోవడం జరుగుతుందన్నారు. రోజురోజుకు సమస్యలు పెరిగిపోతూ ఆర్టీసీ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ సంవత్సర కాలంలో సమ్మె చేయాలని ఆర్టీసీ జేఏసీ నాయకత్వంలో పలుమార్లు సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ ఏమాత్రం కార్మికుల పట్ల ప్రేమ లేకుండా తన ఇష్టానుసారం వచ్చినట్లు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరి నిరసనగా ఆర్టీసీ సంఘాల నాయకత్వంలో సమ్మెకు సిద్ధమవడం జరిగిందన్నారు. 17 రకాల అంశాలతో సమ్మె నోటీసు ఇచ్చినప్పటికీ ప్రభుత్వం తరపున సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నెల రోజులు గడుస్తున్నా ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చకుండా కాలయాపన చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలన్నారు.పే స్కేలు ఏరియర్స్ ఉద్యోగ భద్రత రిక్రూట్మెంట్ ప్రమోషన్స్ తదితర డిమాండ్ల సాధన కోసం కనీస అవసరాలు తీర్చాలని కార్మికుల కోరుతున్నప్పటికీ పాలకవర్గం ఆర్టిసి యాజమాన్యం చేస్తున్న నిర్లక్ష్య పద్ధతికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలు చేయాలన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీలో కార్మిక సంఘాలు లేవని సమస్యలు అంతకంటే లేవని సంఘం పెట్టి ధర్నా చేస్తే ఉద్యోగం నుండి తొలగిస్తామని హెచ్చరించినా గత బీఆర్ఎస్ ప్రభుత్వనీకి కార్మికులు తగిన గుణపాఠం చెప్పి గద్దె దింపిన చరిత్రను గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరించారు. అధికారంలోకి వస్తే ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ప్రభుత్వంలో విలీనం చేస్తామని ఏరియర్స్ పే స్కేలు అన్ని అమలు చేస్తామని రిక్రూట్మెంట్ కూడా చేస్తామని చెప్పి అధికారంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గద్దనెక్కి మాటలు మార్చి కార్మికుల మోసం చేయడం కార్మిక వర్గం చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. తక్షణమే ఎస్ డబ్ల్యూ ఎఫ్ సిఐటియు కార్మికవర్గ సంక్షేమం కోసం పెట్టిన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే చర్చించి సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే ఐక్య ఉద్యమాలను ఉధృతం చేసి పోరాటాలను కొనసాగిస్తామన్నారు.సిపిఎం సంఘీభావం...ఆర్టీసీ పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటానికి సిపిఎం సంఘీభావం తెలిపింది. సిపిఎం 21వ డివిజన్ కార్పొరేటర్ చింతలపూడి శ్రావణి మాట్లాడుతూ



ఎస్డబ్ల్యుఎఫ్ చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. కార్మిక వర్గానికి అన్ని విధాలుగా నష్టం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి పట్ల కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ పరిరక్షణ కోసం చేస్తున్న పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ సంఘీభావం తెలుపుతుందన్నారు. భవిష్యత్తు పోరాటాలకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరోక్షంగా ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలిపారు. డిపో అధ్యక్షులు బత్తుల నాగేశ్వరావు మాట్లాడుతూ అంగీకరించిన అంశాలను కూడా ఆర్టీసీ మేనేజ్మెంట్ ఆటంకం కలిగిస్తుందన్నారు. తక్షణమే ఆ అంశాలను అమలు చేయాలన్నారు. డిపో కార్యదర్శి ఇసనపల్లి శామ్యూల్ మాట్లాడుతూ సంపూర్ణ ఐక్యతతో సమ్మె చేసి ఏడు సంవత్సరాల తర్వాత ప్రభుత్వ చొరవతో యాజమాన్యం చర్చలు నిర్వహించి అంగీకరించిన అంశాలు కూడా అమలు చేయడంలో ఆలస్యం చేస్తున్నారని అన్నారు. అంగీకరించిన అంశాలు కార్మిక సంఘాలతో చర్చించి పెంచిన పనిభారాలు తగ్గించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు ఎస్ కే రఫీ, ఇసనపల్లి యాకోబు, పి.రామకృష్ణ, బి.రామకృష్ణ, పి.శ్రీనివాస్,పి.బాబు, ధనరాజ్, ఇర్షా ఆలీ, రామ్ మూర్తి, లోకరక్షకుడు, కేశవరావు, మహిళ ఎస్డబ్ల్యుఎఫ్ నాయకులు మోహిని, కరుణ, సబిత దీక్ష శిబిరన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయక కార్యదర్శి లిక్కిం బాలరాజ్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ నాయకులు గడల నరసింహారావు, కొత్తపల్లి రమేష్ బాబు, సిఐటియు నాయకులు బాలకృష్ణ నసూర్, ప్రముఖ ఐలు జిల్లా నాయకులు న్యాయవాదులు కే.పుల్లయ్య, శ్రీనివాస్ ఐద్వా పట్టణ కార్యదర్శి ఎస్ లక్ష్మి, నాగదుర్గ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావీక్షణం దినపత్రిక

# పెదరాయుడు గూడెం లో ఘనంగా ఉచిత నేత్ర వైద్య శిబిరం..

## బండి విజయ్ ప్రత్యేక ప్రోత్సాహంతో ప్రజలకు అందిన ఉచిత వైద్య సేవలు!

**కుక్కునూరు, ఆగస్టు 25 (ప్రజా వీక్షణం):**

ఏలూరు జిల్లాలోని కుక్కునూరు మండలం పెదరాయుడు గూడెం పంచాయతీలో ప్రజల ఆరోగ్య సంక్షేమమే ధ్యేయంగా ఒక ఉచిత నేత్ర వైద్య శిబిరం అత్యంత వైభవంగా మరియు విజయవంతంగా నిర్వహించ బడింది .పోలవరం నియోజకవర్గ కాంగ్రెస్ కోఆర్డినేటర్ బండి విజయ్ ప్రత్యేక చొరవ మరియు ప్రోత్సాహంతో ఈ సేవలు స్థానిక ప్రజలకు నేరుగా అందుబాటులోకి వచ్చాయి. ఈ ప్రజాహిత కార్యక్రమంలో భాగంగా జంగారెడ్డిగూడెం రామచంద్ర కంటి ఆసుపత్రి వారి సౌజన్యాన్ని అందించారు. నిపుణులైన వైద్యుల బృందం ఆధ్వర్యంలో స్థానిక ప్రజలకు ఎలాంటి ఖర్చు లేకుండా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి తగిన వైద్య సలహాలు, సూచనలు అందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం చేరువ చేయాలనే ఉద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు గజ్జి రాజులు మరియు ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణల ఆధ్వర్యంలో ఘనంగా ముందుకు తీసుకెళ్లారు. పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఈ వైద్య శిబిరాన్ని విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. అంతేకాకుండా ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జనరల్ సెక్రటరీ వడ్డే రఘుబాబు, నియోజకవర్గం కిసాన్ సెల్ అధ్యక్షులు మేడవరపు రమాదేవి, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు మడకం వీరయ్య, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు వర్క వెంకటరత్నం తదితర ప్రముఖ నాయకులు పాల్గొన్నారు. అలాగే వీరితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడంలో తమ వంతు సహకారం అందించారు. భవిష్యత్తులోనూ ఇలాంటి మరిన్ని ప్రజా సంక్షేమ మరియు వైద్య శిబిరాలను నిర్వహించి, మరింత మందికి సేవలు అందిస్తామని ఈ సందర్భంగా బండి విజయ్ తెలిపారు.



# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయ నిధి

## బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు

## 112 మంది లబ్ధిదారులకు రూ. 71,92,793/- విలువైన సీ ఏం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ

**బాపట్ల : ఆగష్టు 25 ( ప్రజా వీక్షణం )**

ఆపదలో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీ ఏం ఆర్ ఎఫ్ ) ఒక వరమని, బాధితులకు మెరుగైన వైద్యం అందేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు. బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 112 మంది అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన రూ. 71,92,793/- విలువ గల సీ ఏం ఆర్ ఎఫ్ ( ముఖ్యమంత్రి సహాయ నిధి ) చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ .....ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుపేదల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. ఆసుపత్రి ఖర్చుల భారంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యంగా ఈ నిధులు మంజూరు చేయడం జరుగుతోంది. బాపట్ల నియోజకవర్గంలో ఏ ఒక్క పేదవాడు వైద్యం కోసం ఇబ్బంది పడకూడదన్నదే మా సంకల్పం. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా నిరంతరం కృషి చేస్తాం అని అన్నారు. ముఖ్యమంత్రి గారు నిరంతరం ప్రజల కష్టాలను ఆలకించి, తక్షణమే స్పందిస్తున్నారని, అందుకు ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులే నిదర్శనమని పేర్కొన్నారు. ఎటువంటి మధ్యవర్తులు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు. బాపట్ల నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తానూ, ప్రభుత్వం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.




# ఎన్టీఆర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడిగా వీరంకి వీరాస్వామి ఎన్నిక

**నందిగామ ఆగస్టు 25 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గంలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘంలో కూడా వివాదరహితుడిగా మరొక్కసారి నిరూపించుకున్న వీరంకి వీరాస్వామి ఈ రోజు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం కార్యాలయంలో రాష్ట్ర గౌడ సంఘ ముఖ్య నాయుకుల విస్తృతస్థాయి సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడిగా నందిగామ నియోజకవర్గానికి చెందిన వీరంకి వీరాస్వామిని ఎన్నిక చేశారు. ఈ సందర్భంగా వీరాస్వామి మాట్లాడుతూ అధ్యక్ష పదవి అనేది కేవలం ఒక పదవి కాదు అది మన సమాజానికి సేవ చేసే బాధ్యత అని, తమ కులంతో పాటు ఇతర కులాలను గౌరవించాలని వీరాస్వామి పేర్కొన్నా రు. గౌడ కులం ఐక్యతకు అభివృద్ధికి భవిష్యత్తు తరాల సంక్షేమానికి ఎన్నిక ఎంతో ముఖ్యమైనదనీ ప్రభుత్వం ద్వారా అందుతున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అవగాహన కల్పించి మన హక్కుల కోసం ఐక్యంగా చట్టబద్ధంగా పోరాడదాం అనీ యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు ఉపాధి అవకాశాలు కల్పించడానికి సంబంధిత స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి మాట్లాడి వారి సహకారం తీసుకుని కృషి చేస్తానని వీరాస్వామి పేర్కొన్నారు. ఈ ఎన్నిక కు సహకరించి న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు మాజీ పార్లమెంట్ సభ్యులు ఆంధ్రప్రదేశ్ ఆర్టీసి కార్పొరేషన్ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మరియు గౌడ సంఘ వ్యవస్థాపకులు చలపాటి వెంకటేశ్వర రావు రాష్ట్ర అధ్యక్ష కార్యద ర్శులు రామారావు కొనకల్ల రెడ్డమ్మ మరియు శివరామకృష్ణ మరియు గౌడ సంఘ పెద్దలకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వకంగా నమస్కారాలు ధృవధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియ జేస్తున్నాను అనీ వీరాస్వామి పేర్కొన్నా రు.









# పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి..

## మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి..

**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజావిక్షణం**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కూడా కృషి చేయవలసిన బాధ్యత ఎంతైనా ఉన్నది అని స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక వన మహోత్సవం సందర్భంగా మంగళవారం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో మొక్కలు నాటారు. నాటిన మొక్కలను కాపాడును బాధ్యత ప్రతి ఒకరిపై ఉన్నది అని ఆమె అన్నారు. సమాజంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు ఎంతో దోహద పడతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు, కౌన్సిలర్లు అలాగే మున్సిపల్ సిబ్బంది వారు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ గనుల్లో ప్రమాదాలు ఎందుకు పునరావృతమవుతున్నాయి

**(హెచ్.ప్రతాప్)**

బొగ్గు ఉత్పత్తి తెలంగాణ ఆర్థిక వ్యవస్థలోనూ, దేశ ఇంధన భద్రతలో నూ కీలకమైనది. ఉత్పత్తి కొనసాగడం ఎంత అవసరమో, గనుల్లో పనిచేసే కార్మికుల భద్రత అంతకంటే ముఖ్యం. తెలంగాణలో బొగ్గు గనుల్లో తీవ్రమైన ప్రమాదాల సంఖ్య ఇటీవలి సంవత్సరా ల్లో హెచ్చుతగ్గులకు లోనైనా, దేశవ్యాప్త గణాంకాల్లో రాష్ట్ర వాటా గణనీయంగా ఉండటం భద్రతా ప్రమాణాలపై మరిం త దృష్టి అవసరాన్ని సూచిస్తోంది .కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన గణాంకాల ప్రకారం, 2025లో దేశంలోని తొమ్మిది బొగ్గు ఉత్పత్తి రాష్ట్రాల్లో 119 తీవ్రమైన ప్రమాదాలు నమోద య్యాయి. వాటిలో తెలంగాణ లో 80, అంటే సుమారు 67 శాతం నమోద య్యాయి. 2023--25 మధ్య దేశవ్యా ప్తంగా నమోదైన 355 తీవ్రమైన బొగ్గు గని ప్రమాదాల్లో 233 తెలంగాణలోనే నమోదయ్యాయి. ఇది జాతీయ మొత్తం లో సుమారు 65.6 శాతం. ఈ మూడేళ్లలో తెలంగాణలో 235 మంది కార్మికులు గాయపడినట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి.ఏడాది వారీగా చూస్తే ప్రమాదాల సంఖ్యలో హెచ్చు తగ్గులు స్పష్టంగా కనిపిస్తాయి. తెలం గాణలో తీవ్రమైన ప్రమాదాలు 2020లో 79, 2021లో 126, 2022లో 102, 2023లో 67, 2024లో 86, 2025లో 80గా నమోదయ్యాయి. అంటే 2021తో పోలిస్తే తరువాత కొంత తగ్గుదల కనిపించినప్పటికీ, 2024--25లో సంఖ్య మళ్లీ 80కి పైగా ఉంది. కాబట్టి ఒక్క ఏడాది గణాంకం ఆధారంగా సంతృప్తి చెందకుండా, దీర్ఘకాలిక భద్రతా ధోరణులను పరిశీలించడం అవసరం.అయితే తీవ్రమైన ప్రమాదాల సంఖ్యను నేరుగా ప్రాణనష్టంతో సమానం చేయకూడదు. 2023లో తెలంగాణలో 6 మంది, 2024లో 8 మంది, 2025లో 3 మంది గని ప్రమాదాల్లో మరణించారు. ఇదే మూడేళ్లలో దేశవ్యాప్తంగా బొగ్గు గనుల్లో 141 మంది ప్రాణాలు కోల్పో గా, తెలంగాణలో మరణించిన వారి సంఖ్య 17. అందువల్ల ప్రమా దాలు, గాయాలు, ప్రాణనష్టం వంటి సూచికల ను విడివిడిగా విశ్లేషించడం అవసరం .ప్రమాదాలకు ఎత్తు నుంచి పడిపోవడ ం, ఎగిరివచ్చే వస్తువులు లేదా పేలుడు పదార్థాల ప్రభావం, నేలచరియలు, తాళ్లు--గొలుసులు--సస్పెన్షన్ పరికరాల వైఫల్యం, డంపర్లు, డ్రిల్లింగ్ యంత్రాలు, విద్యుత్ కేబుళ్లకు సంబంధించిన ఘటనలు కారణాలుగా నమోదయ్యాయి. సుమారు 90 శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం లేదా భద్రతా నిబంధనలు, ప్రామాణిక కార్యాచరణ విధానాలను పాటించక పోవ డంతో ముడిపడి ఉన్నాయని సింగరేణి అధికారులు పేర్కొన్నారు. ఈ గణాంకం సంస్థ అధికారుల అభిప్రా యంగా చూడాలి; ప్రమాదాల మూల కారణాలపై క్రమబద్ధమైన విశ్లేషణ దానిని మరింత స్పష్టంగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడు తుంది. భద్రత అంటే ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కాదు; ప్రమాద ం జరగకముందే దాన్ని గుర్తించడం. ప్రతి ఘటనకు మూలకారణ విశ్లేషణ, పరికరాల నిరంతర తనిఖీలు, ఆధునిక పర్యవేక్షణ సాంకేతికత, క్రమబద్ధమైన శిక్షణ, అత్యవసర తరలింపు సాధనాలు అవసరం. కాంట్రాక్ట్ కార్మికులకు కూడా సమానమైన భద్రతా ప్రమాణా లు వర్తించాలి. ప్రమాదకర పరిస్థితిని కార్మికులు స్వేచ్ఛగా నివేదించే వ్యవస్థను మరింత బలోపేతం చేయడ ం కూడా కీలకం. ఉత్పత్తి, సాంకేతికత, యాంత్రీకరణ మారుతున్న నేపథ్యంలో భద్రతా విధానాలు కూడా నిరంతరం నవీకరించాలి. సింగరేణి బొగ్గు ఉత్పత్తి 2023--24లో 70.02 మిలియన్ టన్నులు, 2024--25లో 69.01 మిలియన్ టన్నులుగా నమోదైంది. బొగ్గు ఉత్పత్తి దేశానికి శక్తినిస్తుంది. కానీ ఆ శక్తి వెనుక పనిచేసే కార్మికుడి భద్రతే మొదటి ప్రమాణం కావాలి. ప్రమాదం జరిగిన తర్వాత కారణం వెతకడం కంటే, ప్రమాదానికి దారితీసే పరిస్థితిని ముందుగానే గుర్తించి అడ్డుకోవడమే నిజమైన భద్రత. ఉత్పత్తికి వేగం ఎంత అవసరమో.. భద్రతకు అంతకంటే ఎక్కువ స్థిరత్వం అవసరం.

# బస్వాయిపల్లి గ్రామంలో ఘనంగా వన మహోత్సవం..

**దేవరకద్ర ఆగస్టు 25, ప్రజావిక్షణం**

దేవరకద్ర మండల పరిధిలోని బస్వాయిపల్లి గ్రామంలో మంగళవారం వన మహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీడీఓ శ్రీనివాస్ రావు, గ్రామ సర్పంచ్ శివకుమార్, ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పచ్చదనంపెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పర్యావరణ పరిరక్షణలోప్రజలందరూభాగస్వాములు కావాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో. పంచాయతీ కార్యదర్శి, వాడు సభ్యులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# బలుసుపల్లిలో మొక్కలు నాటిన కౌన్సిలర్..

**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా విక్షణం**

మున్సిపాలిటీ పరిధిలోని 10 వ వార్డు (బల్సుపల్లి) లో మంగళవారం వనవోత్సవ కార్యక్రమంలో భాగంగా వర్డ్ లోని అంగన్వాడీ కేంద్రం దగ్గర వార్డు కౌన్సిలర్ అరుణ చంద్రమౌళి, మొక్కలు నాటారు . ప్రతి ఒక్కరు కూడా తప్పనిసరిగా ఇంటిముందు మొక్కలు నాటాలని ఆ మొక్కలు పర్యావరణ పరిరక్షణకు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. అంగన్వాడీ టీచర్ లక్ష్మీ ,అంజమ్మ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు మహిళలు పాల్గొన్నారు.



# జిల్లా కూడో కరాటే పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన హైవెండ్ హైండ్ విద్యార్థులు

**కర్లపాలెం ( బాపట్ల ) : ఆగస్టు 25 ( ప్రజా వీక్షణం )**

బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో మంగళవారం జరిగిన 2వ కూడో కరాటే బాపట్ల జిల్లా స్థాయి పోటీలు (2026-27)కర్లపాలెం హైవెండ్ హైండ్ హైస్కూల్ విద్యార్థులు ఓవరాల్ ఛాంపియన్ షిప్ లో ద్వితీయ స్థానం సాధించి సత్తా చాటారు. ఈ పోటీల్లో హైవెండ్ హైండ్ హైస్కూల్ విద్యార్థులు గీతిక,చరణ్,నాగ చైతన్య,అభినవ్,చంద్రశేఖర్, శౌర్య,గణేష్ లు పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచారు. వీరికి కరాటే మాస్టర్ కె. అవినాష్ శిక్షణ ఇచ్చారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులను, కరాటే మాస్టర్ ను హైవెండ్ హైస్కూల్ చైర్మన్ ఉదయ చంద్రరావు, ఎం.డి. సాయి మహేంద్ర బాబు, డైరెక్టర్లు వెంకటజ్యోతి, ఆంజనేయ ప్రసాద్, చాందిని లు అభినందించారు.



## ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ను కలిసిన శంకర్ స్వామీజీ..

దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా వీక్షణం

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు పరమ పూజ్య శ్రీమాన్ యోగి ఆదిత్యనాథ్ ను మంగళవారంమహారాజ్ ని శ్రీ శంకర్ స్వామీజీ లక్నోలోని వారి అధికారిక నివాసంలో కలవడం జరిగింది. సనాతన ధర్మ పరిరక్షణ కోసం, సమాజంలో సమరసతను సాధించడం కోసం ముందుకు సాగాలని ఆశీర్వదిస్తూ శంకర్ స్వామీజీ కి సనాతన ధర్మ రక్ష దీక్ష వస్త్రాన్ని అందించారు. స్వామీజీ నీ కలిసిన వారిలో చత్రపతి శివాజీ పీటం అధ్యక్షులు శ్రీ బైలూరు యోగేష్ ప్రభువారు, వేదిక్ సైంటిస్ట్ చిరంజీవి సుఖేష్ శర్మ, తదితరులు ఉన్నారు.



## ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ని కలసిన రాష్ట్ర ఓబీసీ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు..

దేవరకద్ర ఆగస్టు 25 ప్రజావిక్షణం

ఏఐసీసీ జనరల్ సెక్రటరీ సచిన్ సావంత్, అలాగే రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, ను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ ఉపాధ్యక్షులు రాజమూ రి శ్రీనివాసులు, జిల్లా ఓబీసీ పరిశీలకులు కిరణ్ తేజ్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా మంగళవారం కలవడం జరిగింది. ఓబీసీని మరింత బలోపేతం చేసినందుకు నిరంతరంగా కృషి చేయాలని వారు కోరారు.



## బీజేపీ ఆధ్వర్యంలో బీ.పీ. మండల్ జయంతి వేడుకలు

చీరాల ( బాపట్ల ) : ఆగష్టు 25 ( ప్రజా వీక్షణం )

బాపట్ల జిల్లా చీరాల పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఓబిసి రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ మరియు బాపట్ల జిల్లా అధ్యక్షులు ముక్కల వెంకటరమణారావు సూచన మేరకు బి.పి. మండల్ జయంతి కార్యక్రమాన్ని బాపట్ల జిల్లా బీజేపీ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ తాడివలస దేవరాజు గారి అధ్యక్షతన బి.పి. మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ తాడివలస దేవరాజు మాట్లాడుతూ, బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బి.పి. మండల్) భారతదేశంలో సామాజిక న్యాయం, వెనుకబడిన తరగతుల హక్కులు, సమాన అవకాశాల కోసం కృషి చేసిన మహనీయుడని అన్నారు. దేశంలోని సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వర్గాల పరిస్థితులను అధ్యయనం చేసి, వారికి తగిన ప్రాతినిధ్యం మరియు అవకాశాలు కల్పించేందుకు మండల్ కమిషన్ ద్వారా ఆయన చేసిన కృషి చారిత్రాత్మకమైనదని తెలిపారు. 1979లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్‌కు బి.పి. మండల్ అధ్యక్షత వహించారని, కమిషన్ 1980లో తన నివేదికను సమర్పించిందని డాక్టర్ దేవరాజు వివరించారు. వెనుకబడిన తరగతుల సామాజిక, విద్యా అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో ఓబీసీలకు 27 శాతం రిజర్వేషన్ కల్పించాలని మండల్ కమిషన్ సిఫారసు చేసిందని తెలిపారు. బి.పి. మండల్ ఆశయాలను ప్రతి ఓబీసీ కుటుంబానికి చేరవేసి, సామాజిక న్యాయం మరియు సమాన అవకాశాల కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని డాక్టర్ తాడివలస దేవరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కారంచేటి నగేష్ కుమార్ , నాశిన మణికుమార్ , క్షత్రియ సుహాసిని బాయ్,పింజల భరణి రావు, మేడికొండ భరణి రావు , పోతుల ప్రకాష్, పేర్ల బ్రహ్మయ్య , బాంబే సురేష్ బీజేపీ నాయకులు, ఓబీసీ మోర్చా నాయకులు, బిజెపి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## గర్భాశయ క్యాన్సర్ నివారణకు ముందడుగు..

### బాలికలకు ఉచితంగా (హెచ్ పి వి) వ్యాక్సిన్

### తెలంగాణ ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ కీలక నిర్ణయం

### 14 సంవత్సరాల వయసు బాలికలందరికీ ఉచితంగా టీకా

### యూ-విన్ (యు-విన్) పోర్టల్‌లో నమోదుకు అవకాశం

హైదరాబాద్ / ప్రత్యేక ప్రతినిధి, ఆగస్టు 25, (ప్రజా వీక్షణం) :

మహిళలను వేధిస్తున్న ప్రాణాంతక గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ (సెర్వికల్ క్యాన్సర్) నివారణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత కీలకమైన ముందడుగు వేసింది. ముందస్తు జాగ్రత్తలో భాగంగా రాష్ట్రంలోని 14 సంవత్సరాల వయసు నిండిన బాలికల ందరికీ హెచ్‌పీవీ (హెచ్ పి వి-హ్యూమన్ పాపిలోమవైరస్) వ్యాక్సి న్‌ను ఉచితంగా అందించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. “ముందు జాగ్రత్త కోసం ఒక అడుగు” అనే నినాదంతో వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఈ ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. మహిళల్లో అత్యంత సాధారణంగా కనిపిస్తున్న క్యాన్సర్లలో గర్భాశయ క్యాన్సర్ ప్రధానమైనది. దీనివల్ల ఏటా వేలాది మంది ప్రాణాలు కోల్పోతున్నారు. అయితే, సరైన వయసులో హెచ్‌పీవీ టీకా తీసుకోవడం ద్వారా ఈ క్యాన్సర్‌ను 90 శాతానికి పైగా నివారించవచ్చని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ) స్పష్టం చేస్తోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్ తరాల ఆరోగ్యాన్ని కాపాడాలనే సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం 14 ఏళ్ల బాలికలను లక్ష్యంగా చేసుకుని ఈ ఉచిత వ్యాక్సినేషన్‌ను అమలు చేస్తోంది. ఈ టీకా వేసుకునే విధానం: మీ కుమార్తెకు (హెచ్ పి వి)టీకా ప్రణాళిక చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి చెందిన (యు-విన్) డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లో ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలి. దీనికోసం




అధికారిక వెబ్‌సైట్ [https://uwin.mchfw.gov.in/home](https://uwin.mchfw.gov.in/home) ను సందర్శించవచ్చు. ఈ డిజిటల్ విధానం ద్వారా టీకాల పంపిణీ పారదర్శకంగా జరగడంతో పాటు ఎప్పటికప్పుడు సమాచారం అందుబాటులో ఉంటుంది.ీ దీనితో పాటు మీకు దగ్గర్లో ఉన్న కమ్యూనిటీ హాల్లో కూడా ఈటీకా ఉచితంగా అందిస్తున్నారు .ప్రజలకు అధికారుల విజ్ఞప్తి:ఈ కార్యక్రమంపై మరింత సమాచారం కోసం, లేదా అనుమానాల నివృత్తి కోసం ప్రజలు తమ సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలోని ఆరోగ్య కార్యకర్తను (ఏ ఎన్ ఎం) సంప్రదించాలని అధికారులు కోరుతు న్నారు.

ఈ వ్యాక్సిన్ విషయంలో ప్రజ లు ఎలాంటి అపోహలు నమ్మవద్ద ని, మీకు ఎలాంటి సందేహాలు ఉన్నా నివృత్తి చేయడానికి దగ్గర్లో ఏ ఎన్ ఎం నీ సంప్రదిస్తే సరిపోతుందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లోనూ 14 సంవత్సరాల వయసు బాలికలందరికీ ఈ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను పూర్తిగా ఉచితంగా ఇస్తు న్నారు. తల్లిదండ్రులందరూ ఈ సద్వకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ కుమార్తెల ఆరోగ్యానికి రక్షణ కల్పించాలని కమీషనర్, వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మరియు మిషన్ డైరెక్టర్ (ఎన్ హెచ్ ఎం, తెలంగాణ) కోరారు.

## సుభాష్‌నగర్‌లో అక్రమ నిర్మాణాలపై (సి ఎం సీ) కొరడా

### 3,000 గజాల ఓపెన్ ల్యాండ్‌లో కట్టడాల కూల్చివేత..

### తప్పుడు పత్రాలతో ప్లాట్లుగా మార్చే యత్నాలపై ఆరోపణలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 25, (ప్రజా వీక్షణం):

జీడిమెట్ల పరిధిలోని సుభాష్‌నగర్‌లో సుమారు 3,000 గజాల విలువైన ఓపెన్ ల్యాండ్‌లో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలపై సి ఎం సీ అధికారులు చర్యలు చేపట్టారు. ఎలాంటి అనుమతులు లేకుండా వివాదాస్పద స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారంటూ అందిన ఫిర్యాదులపై అధికారులు గతంలో నోటీసులు జారీ చేసినప్పటికీ పనులు కొనసాగినట్లు సమాచారం. దీంతో మంగళవారం అధికారులు రంగంలోకి దిగి అక్రమంగా నిర్మించిన కట్టడా లను కూల్చివేశారు .సుభాష్‌నగర్‌లోని సర్వే నంబర్ 25/1కు సంబంధించిన ఓపెన్ స్థలంపై ఈ వివాదం నెలకొంది. ఈ స్థలానికి సంబంధం లేని సర్వే నంబర్లు 25, 313, 314కు చెందిన ప్లాట్లు, ఇంటి నంబర్లను చూపిస్తూ పత్రాలు సృష్టించి, ఓపెన్ ల్యాండ్‌ను ప్లాట్లుగా విభజించి విక్రయించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికు ల నుంచి వినిపిస్తున్నాయి.

#### అనుమతులు లేకుండానే నిర్మాణాలు

వివాదంలో ఉన్న భూమిలో ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండానే కట్టడాలు చేపట్టినట్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు అందాయి. ఈ వ్యవహారంపై అధికారులు సంబం ధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేసినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగడంతో చివరకు కూల్చివేత చర్యలకు దిగినట్లు తెలుస్తోంది. భూమికి సంబంధించిన యాజమాన్య హక్కులు, సర్వే వివరాలు, పత్రాల చెల్లుబాటు, కోర్టు పరిధిలో ఉన్న వివాదాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరం మాత్రమే భవిష్యత్‌లో ఎలాంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలనే అంశంపై నిర్ణయం తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

#### పత్రాలపై ఆరోపణలు.. విచారణకు డిమాండ్

ఈ భూమి వ్యవహారంలో భోగారం, జమాత్ రాజ్, పాస్మిల దేవి, గుమ్మన్ సింగ్, జి.ఆర్. చౌదరి తదితరులపై స్థానికులు పలు ఆరోపణలు చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా పూర్తి స్థాయి నిర్ధారణ జరగాల్సి ఉంది. భూమికి సంబంధించిన ఒరిజినల్ రికార్డులు, రెవెన్యూ పత్రాలు, సర్వే నంబర్లు, నిర్మాణ అనుమతులు, రిజిస్ట్రేషన్ వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.




#### బి ఆర్ ఎస్ నాయకుడిపై కేసుల ఆరోపణలు

ఇదిలా ఉండగా, గతంలో ఈ భూమి పట్టాదారుడి తరపున మాట్లాడినందుకు ఓ (బి ఆర్ ఎస్)నాయకుడిపై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో తప్పుడు కేసులు నమోదు చేసి భయభ్రాం తులకు గురిచేశారనే ఆరోపణలు కూడా తెరపైకి వచ్చాయి. ఈ ఆరోపణలపైనా ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగు లోకి తీసుకురావాలని స్థానికులు కోరుతు న్నారు.

#### అక్రమ లేఅవుట్లపై ఉక్కుపాదం అవసరం

ఓపెన్ ల్యాండ్‌లను అక్రమంగా ప్లాట్లుగా మార్చడం, అనుమతులు లేకుండా




నిర్మాణాలు చేపట్టడం, తప్పుడు పత్రాలతో భూములపై హక్కులు కల్పించుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలపై అధికారులు కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. సుభాష్‌నగర్‌లో జరిగిన ఈ కూల్చివేతతో అక్రమ నిర్మాణదారులకు స్పష్టమైన హెచ్చరిక వెళ్లిందని స్థానికులు అంటున్నారు. అయితే కేవలం కూల్చివేతలతో సమస్య పరిష్కారం కాదని, భూమి వెనుక ఉన్న అసలు యాజమాన్య హక్కులు, పత్రాల నిజానిజాలు, అక్రమ లేఅవుట్లకు సహకరించిన వారెవరైనా ఉన్నారా అనే అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఇన్స్పైర్ జూనియర్ కాలేజ్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే






ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)

ఇన్స్పైర్ జూనియర్ కాలే జ్ ఆధ్వర్యంలో “ఎంబార్క్ 2ఖ26” పేరుతో ఫ్రెషర్స్ డే వేడుకలను మంగళవారం హనుమకొండలోని ఎం టీ ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనం గా నిర్వహించారు. నూతనంగా చేరిన జూనియర్ విద్యార్థులకు సీనియర్లు ఆత్మీయ స్వాగతం పలి కారు. ముఖ్య అతిథులుగా మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మారెడ్డి, మేర కార్పొరేషన్ చైర్మన్ సంగ వెంకటరాజం, పర్వతగిరి సీఐ రాజగోపాల్ హాజరై విద్యార్థులకు సమయపాల న, క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించా రు. కళాశాల చైర్మన్ తీగల భరత్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి సరైన దిశలో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వివిధ పోటీ పరీక్షల్లో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. సీనియర్ విద్యార్థుల సాంస్కృతిక, వినోద కార్యక్ర మాలు ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుంకరి శ్రీరామ్ రెడ్డి, డైరెక్టర్లు తీగల రాజ్ కుమార్, కోటిచింతల మమత కుమారి తదితరు లు పాల్గొన్నారు.

# ఉప్పుటూరులో రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ రక్షణ ( పీఎం - రాహత్ ) పథకంపై అవగాహన కార్యక్రమం

పర్చూరు : ఆగష్టు 25 ( ప్రజా వీక్షణం )

మంగళవారం ఉదయం బాపట్ల జిల్లా పర్చూరు మండలం ఉప్పుటూరు పంచాయతీ కార్యాలయం వద్ద ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ రక్షణ (పీఎం – రాహత్ ) పథకంపై ప్రభుత్వ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి రోడ్డు ప్రమాద బాధితుల ఆసుపత్రి మరియు స్థిర చికిత్స (పీఎం – రాహత్ ) పథకానికి సంబంధించిన అవగాహన అందరికీ ఉండాలని, ఈ పథకం ద్వారా రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులకి ఎలాంటి పోలీస్ విచారణలు లేదా లీగల్ ఫార్మాలిటీలతో సంబంధం లేకుండా వైద్యులు తక్షణమే ఉచిత ప్రథమ చికిత్సతో పాటు, గరిష్టంగా లక్షన్నర రూపాయల వరకు ఉచిత అత్యవసర వైద్యం అందిస్తారని, ప్రమాదం జరిగిన తేదీ నుండి గరిష్టంగా 7 రోజుల వరకు ఆసుపత్రి అత్యవసర చికిత్స పూర్తిగా ఉచితమని, ఇది అన్ని ఎంపానెల్డ్ ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులలో కూడా అందుబాటులో ఉంటుందని, మారిన జీవన శైలి, పెరిగిన వాహనాల వాడుక, రవాణా రద్దీ కారణంగా రోడ్లు మరియు జాతీయ రహదారుల వెంట రోడ్డు ప్రమాద ఘటనలు ఎక్కువైనాయని, కావున ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా మానవత్వంతో రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర హెల్ప్‌లైన్ నెంబర్ లైన 108 (అత్యవసర అంబులెన్స్ సేవలు) మరియు 112 (జాతీయ అత్యవసర సహాయ కేంద్రం) కు డయల్ చేసి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తులను కాపాడడంలో తమ వంతు సహాయం చేయాలని, రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే వారిపై ఎటువంటి పోలీస్ లేదా లీగల్ విచారణలు ఉండవని, యాక్సిడెంట్ జరిగిన తర్వాత మొదటి గంటను గోల్డెన్ అవర్ అంటామని, ఈ గోల్డెన్ అవర్‌లోనే ప్రతి ఒక్కరు స్పందించి నిండు ప్రాణాలను కాపాడడంలో మానవత్వంతో వ్యవహరించాలని అన్నారు. అనంతరం గ్రామ పెద్దలతో కలిసి దీనికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాలేరు సుబ్బయ్య, షేక్ బాజీ, హుస్సేన్, వైద్యశాల రోగులు, మరియు స్వచ్ఛంద సేవకురాలు కే నాగరాజ, తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితాలపై గ్రామ సభలు..

## తాహ సిల్దార్ మహ్మద్ హర్షద్..

దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా వీక్షణం



ఈనెల 27 నుంచి దేవరకద్ర మండలంలో ఓటరు జాబితాలపై గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని స్థానిక తహసిల్దార్ మమ్మద్ హర్షద్ తెలిపారు. ఆయన మంగళవారం ప్రజా విక్షణం విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాల మేరకు ప్రతిగ్రామంలోని పోలింగ్ కేంద్రా ల వద్ద గ్రామసభలు నిర్వహించి ఇటీవల విడుదలైన ఓటరు ముసాయిదా జాబితాల పేర్లను బూత్ స్థాయి అధికారి చదివి గ్రామసభలో చెప్పాలని ఆయన తెలిపారు . 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్స రాల వారు కొత్త ఓటర్ లిస్టులో పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఓటర్ జాబితాలో ఏమైనా పేర్లు తప్పులు ఒప్పులు ఉంటే వెంటనే అధికారుల వద్దకు వచ్చి మార్పులు చేసుకోవాలని ఆయన కోరారు.

# సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

## రాజీ మార్గమే రాజమార్గం

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)

సెప్టెంబర్ 12న వరంగల్ జిల్లా కోర్టు ఆవరణలోజిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించను న్నట్లు వరంగల్ జిల్లా ప్రధా న న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్ వీబీ. నిర్మలా గీతాంబ తెలిపారు. మంగ ళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కక్షి దారులు తమ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించుకునేందుకు జాతీయ లోక్ అదాలత్‌ను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాల అంగీ కారంతో కేసులను త్వరిత గతిన పరిష్కరించుకోవచ్చు ని తెలిపారు. క్రిమినల్, సివిల్, భూ వివాదాలు, మోటార్ వాహన ప్రమాదా లు, వివాహ, కుటుంబ తగాదాలు, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, విద్యుత్, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్, ఎక్సై జ్, విద్యుత్ చోరీ, కన్స్యూ మర్ ఫోరం, ట్రాఫిక్ ఈ– చలానాలు తదితర కేసుల ను లోక్ అదాలత్‌లో పరి ష్కరించుకోవచ్చని వివరిం చారు. జాతీయ లోక్ అదా లత్ నిర్వహణ కోసం మొత్తం 10 బెంచ్‌లను ఏర్పాటు చేసి సేవలు అందించనున్నట్లు తెలిపా రు. ఇప్పటికే మూడు బెంచ్ లు ఏర్పాటు చేశామని, కక్షి దారులు తమ కేసులకు సంబంధించిన వివరాలు, సలహాల కోసం న్యాయ సేవాధికార సంస్థను సంప్ర దించాలని సూచించారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 'రాజీ మార్గమే రాజమార్గం' అనే భావనతో తమ కేసు లను పరిష్కరించుకోవాల ని ప్రధాన న్యాయమూర్తి విజ్ఞప్తి చేశారు.




# అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లర్ అరెస్ట్

## 251 కిలోల గంజాయి స్వాధీనం.. విలువ రూ.1.25 కోట్లు

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)

అంతర్‌రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న దామెర మండలం పులు కుర్తి గ్రామానికి చెందిన ముదిగొండ నాగేశ్వర్‌రావు (55) ను దామెర పోలీసు లు అరెస్టు చేశారు. నింది తుడి ఇంటి నుంచి సుమా రు రూ. 1. 25 కోట్ల విలువైన 251 కిలోల గంజాయి, ద్విచక్ర వాహనం, రూ. 9 వేల నగదు, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఒడిశా నుంచి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విక్రయిస్తున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడి సమాచారం ఆధారంగా ఇతర నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పా టు చేసినట్లు పోలీసులు తెలిపారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. యువతను మత్తు పదార్థా ల బారిన పడకుండా కాపాడేందుకు ప్రజలు సహకరిం చి, గంజాయి విక్రయాలు లేదా వినియోగంపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.



# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

## హెవీ వాహనాలకు నగరం బయట పార్కింగ్ స్థలాలు గుర్తించాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)

రోడ్డు ప్రమాదాల నివారణ కు పటిష్ట చర్యలు చేపట్టా లని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, హనుమ కొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. మంగళవా రం హనుమకొండ కలెక్టరేట్ లో ఆర్‌అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రోడ్డు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లా డుతూ.. రహదారులపై ఎడ్జ్ లైన్లు, లైన్ మార్కింగ్ లు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని, నో పార్కింగ్ బోర్డులు,రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పా టు చేయాలని సూచించా రు. ప్రైవేట్ బస్సులు, హెవీ వాహనాలను నగరం బయ ట ప్రత్యేక ప్రదేశాల్లో పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఫుట్‌పాత్‌ల ఆక్రమణలను తొలగించి స్ట్రీట్ వెండర్ల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గణ పతి విగ్రహాల విక్రయాలకు ప్రధాన రహదారులకు దూరంగా ప్రత్యేక స్థలాలను కేటాయించాల ని, మట్టి గణపతులపై ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు.




# కరెంటు తీగలపై వేలాడుతున్న చెట్లను తొలగించండి..

దేవరకద్ర ఆగస్టు 25 ప్రజావి క్షణం

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని తీగలప్ప కట్ట సమీపంలో ఉన్న కరెంటు తీగలపై వేలాడుతున్న చెట్లను తొలగించా లని ఆ ప్రాంత ప్రజలు మంగళవారం ఒక ప్రకటనలో కోరుతున్నారు. కరెంటు తీగలపై చెట్లు ఉండటం వల్ల చాలా ప్రమాదపరితంగా ఉన్నదని ఈ విషయమై అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా కూడా ఎవరు పట్టించుకోవ డంలేదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు గాని కరెంటు తీగలపై వేలాడుతున్న చెట్లను తొలగించి విద్యుత్ సమస్య లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# పేరూరు గ్రామంలో మొక్కలు నాటిన గ్రామ సర్పంచ్ శృతి అరవింద్ కుమార్ రెడ్డి..

దేవరకద్ర ఆగస్టు 2 5 ప్రజావి క్షణం

నియోజకవర్గంలో కౌకుంట్ల మండల పరిధిలోని పేరూరు గ్రామంలో పల్లె ప్రకృతి వనం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మంగళవారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పేరూరు గ్రామ సర్పంచ్ కొత్త శృతి అరవింద్ రెడ్డి, మొక్కలు నాటారు.పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సర్పంచ్ గారు సూచించారు. పచ్చని వాతావరణం ఆరోగ్యకరమైన సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ , ఉప సర్పంచ్ బండారి గొల్ల రాములు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, హేమలత, వార్డు మెంబర్లు కావలి మల్లికార్జున్,బాలప్ప మరియు తదితరులు పాల్గొన్నారు.



# కాజీపేట నూతన బస్‌స్టాండ్ కు భూమి మార్పిడి వేగవంతం చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)



కాజీపేట నూతన బస్ స్టాండ్ నిర్మాణానికి అవ సరమైన భూమి మార్పిడి ప్రక్రియను వేగవంతం చే యాలని వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అంద జేశారు. కాజీపేట సిగ్నల్ జంక్షన్ వద్ద దక్షిణ మధ్య రైల్వేకు చెందిన భూమిని రాష్ట్ర ప్రభుత్వ భూమితో మార్పిడి చేసేందుకు ప్రతి పాదనలు ఉన్నాయని తెలిపారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీ లించి, నిబంధనల ప్రకారం భూమి మార్పిడి ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని మంత్రిని కోరా రు. నూతన బస్‌స్టాండ్ నిర్మాణం పూర్తయితే కాజీపేట తో పాటు వరంగ ల్ పార్లమెంట్ నియోజకవ ర్గ ప్రజలకు మెరుగైన రవా ణా సౌకర్యాలు అందు బాటులోకి వస్తాయని ఎంపీ తెలిపారు.

# చెట్లు పెంచండి

## - వన మహోత్సవంలో భాగస్వాములు కండి

## - జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి కొత్తగూడెం(ప్రజా వీక్షణం):

చెట్లను పెంచడంతో పాటుగా వన మహోత్సవంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. ఇల్లందు క్రాస్‌రోడ్‌లోని చలమల శ్రీనివాసరావు మెమోరియల్ సెంట్రల్ పార్క్‌లో అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి వన మహోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా నాటిన ప్రతి మొక్కను సంరక్షించి అవి మనుగడ సాగించేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మొక్కలకు క్రమం తప్పకుండా నీరు అందించడం రక్షణ కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాల విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద పాఠశాల ఆవరణల్లో పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి అది వృక్షంగా ఎదిగే వరకు సంరక్షిస్తే పర్యావరణ పరిరక్షణలో ఎంతో కీలకమైన మార్పు తీసుకురాగలమన్నారు. ప్రస్తుత తరంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు పచ్చదనం ఎంతో అవసరమని తెలిపారు. జిల్లాలోని ప్రజలు ప్రజాప్రతినిధులు అధికారులు విద్యార్థులు సమష్టిగా కృషి చేసి వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారులు సంబంధిత శాఖల అధికారులు పాఠశాల విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం దినపత్రిక

GENERAL NEWS

26 బుధవారం ఆగస్టు 2026

7

www.prajaveekshanam.in

# నాలుగు గంటల్లో కిడ్నాప్ కేసు ఛేదన




## ఇద్దరు చిన్నారులను సురక్షితంగా రక్షించిన గచ్చిబౌలి పోలీసులు..

## ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ సమీపంలో నిందితుడి పట్టివేత

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 25, (ప్రజా వీక్షణం):**

గచ్చిబౌలి పోలీసులు అప్రమత్తత, సాంకేతిక పరిజ్ఞానంతో కిడ్నాప్ కేసును కేవలం నాలుగు గంటల్లో ఛేదించి ఇద్దరు చిన్నారులను సురక్షితంగా రక్షించారు. కూకట్‌పల్లి పరిధిలోని ఓ కార్మికుల క్యాంపు నుంచి మూడున్నర, నాలుగేళ్ల వయసున్న ఇద్దరు చిన్నారులను ఓ వ్యక్తి తీసుకెళ్లిన ఘటనపై ఫిర్యాదు అందిన వెంటనే పోలీసులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నిందితుడిని పట్టుకున్నారు. ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకుని చిన్నారులను క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండాపూర్‌లోని లేబర్ క్యాంపులో నివసించే కార్మికుడు దేవిడ్ ముర్ము కుమార్తె ప్రమీలా ముర్ము (4), అదే క్యాంపులోని మరో కార్మికుడి కుమార్తె సంగీత హేమారం (3) ఆగస్టు 24న సాయంత్రం 4 గంటల సమయంలో క్యాంపులో ఆడుకుంటున్నారు. అదే సమయంలో క్యాంపులో నివసించే చాకు సోరెన్ (45) అనే వ్యక్తి ఇద్దరు చిన్నారులను వెంట తీసుకెళ్లి అక్కడి నుంచి పరారైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై ఆగస్టు 25న తెల్లవారుజామున సుమారు 2 గంటలకు గచ్చిబౌలి పోలీసులకు ఫిర్యాదు అందింది. వెంటనే కేసు నమోదు చేసిన పోలీసులు చిన్నారుల ఆచూకీ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. అనుమానితుడి వివరాలను ఇతర పోలీస్‌స్టేషన్లతో పాటు రైల్వే పోలీసులకు చేరవేశారు. ముఖ్యంగా కోల్‌కతా వైపు వెళ్లే రైలు మార్గాల్లోని స్టేషన్లపై నిఘా పెట్టారు. ఘట్‌కేసర్, జనగాం, కాజీపేట తదితర



రైల్వేస్టేషన్లకు సమాచారం అందించారు.మరోవైపు సాంకేతిక ఆధారాలతో పోలీసులు నిందితుడి కదలికలను గుర్తించే ప్రయత్నం చేశారు. తెల్లవారుజామున ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ సమీపంలో నిందితుడి ఆచూకీ లభించింది. వెంటనే గచ్చిబౌలి పోలీసులు ఘట్‌కేసర్ పోలీసులకు, రైల్వే అధికారులకు సమాచారం అందించారు. సమన్వయంతో చేపట్టిన చర్యల్లో చాకు సోరెన్‌ను అదుపులోకి తీసుకుని, అతని వద్ద ఉన్న ఇద్దరు చిన్నారులను సురక్షితంగా రక్షించారు.రక్షించిన చిన్నారులు ప్రమీలా ముర్ము (4), సంగీత హేమారం (3)గా పోలీసులు గుర్తించారు. వారిని గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి, నిబంధనల ప్రకారం తల్లిదండ్రులు, సంరక్షకులకు అప్పగించారు. ఫిర్యాదు అందిన నాలుగు గంటల్లోనే కేసును ఛేదించి చిన్నారులను రక్షించడం గచ్చిబౌలి పోలీసులు, ఎస్‌వోటీ బృందాల సమన్వయానికి నిదర్శనమని అధికారులు తెలిపారు.నిందితుడు చాకు సోరెన్ పశ్చిమబెంగాల్‌కు చెందినవాడని, గచ్చిబౌలి పరిధిలోని చీరెక్ పబ్లిక్ స్కూల్ సమీపంలోని లేబర్ క్యాంపులో నివసిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. విచారణలో పశ్చిమబెంగాల్‌లోని కరందిఘి పోలీస్‌స్టేషన్ పరిధిలో తనపై హత్యాయత్నం, అత్యాచారానికి సంబంధించిన రెండు కేసులు ఉన్నట్లు అతడు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. ఇస్లాంపూర్ జైలులో ఐదేళ్లు శిక్ష అనుభవించినట్లు కూడా చెప్పినట్లు పేర్కొన్నారు.అలాగే వ్యక్తులను కిడ్నాప్ చేసి డబ్బు కోసం ఇతరులకు అప్పగించడం, వారిని భిక్షాటనకు ఉపయోగించడంలో తనకు సంబంధం ఉన్నట్లు నిందితుడు విచారణలో వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అయితే ఈ వాంగ్మూలాలు, గత నేర చరిత్రపై పోలీసులు పూర్తి స్థాయిలో నిర్ధారణ చేస్తున్నారు. ఇతర నేరాల్లో అతడి ప్రమేయం ఉందా అనే కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోంది.గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో పెద్ద సంఖ్యలో కార్మికుల క్యాంపులు, నిర్మాణ ప్రాజెక్టులు కొనసాగుతున్న నేపథ్యంలో చిన్నారుల భద్రత విషయంలో యాజమాన్యాలు, కాంట్రాక్టర్లు, సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. కార్మికులు, క్యాంపులో నివసించే వ్యక్తులు, సందర్శకుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని, అనుమానాస్పద వ్యక్తులను సరైన ధ్రువీకరణ లేకుండా క్యాంపుల్లోకి అనుమతించవద్దని సూచించారు.క్యాంపుల ప్రవేశ, నిష్క్రమణ ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా చూడాలని, కార్మికులు, తాత్కాలిక సిబ్బంది వివరాలను ఎప్పటికప్పుడు ధ్రువీకరించాలని పోలీసులు తెలిపారు. ముఖ్యంగా రాత్రి, తెల్లవారుజామున వేళల్లో భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా చిన్నారి కనిపించకుండా పోయినా, అనుమానాస్పదంగా ఎవరైనా చిన్నారిని క్యాంపు నుంచి బయటకు తీసుకెళ్లే ప్రయత్నం చేసినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని గచ్చిబౌలి పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, పరిహారం చెల్లింపులు వేగవంతం చేయాలి

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)**

సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పునరావాస చర్యలు, అట వీ అనుమతులు, భూబాధి తులకు పరిహారం చెల్లింపు లను వేగవంతం చేయాల ని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమా ర్ రెడ్డి అధికారులను ఆదే శించారు. మంగళవారం జలసౌధ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వ హించిన వీడియో కాన్ఫ రెన్స్‌లో పెండింగ్ అంశాల పై మంత్రి సమీక్షించారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ పరిహారం చెల్లింపులు పెండింగ్‌లో ఉంటే కారణాలను గుర్తిం చి, అర్హులైన భూబాధితుల కు సకాలంలో పరిహారం అందించాలని సూచించా రు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ గౌర వెల్లి ప్రాజెక్టుకు సంబంధిం చి జిల్లాలో 647 ఎకరాల భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని, అవార్డు ల ప్రక్రియ కూడా కొనసాగు తున్నట్లు తెలిపారు. కార్య క్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, ఆర్డీఓ వెంకటేష్, ప్రాజెక్టు డీఈ చైతన్య తదితరులు పాల్గొన్నారు.







# 22ఏ భూముల వ్యవహారంపై హరీశ్‌రావు ఆరోపణలు



## 'ప్రజల ఆస్తులను నిషేధిత జాబితాలో పెట్టి కార్యాలయాల చుట్టూ తిప్పుతారా?'..

## సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 25, (ప్రజా వీక్షణం) :**

22ఏ నిషేధిత జాబితాలో సామాన్యుల భూములను చేర్చి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రభుత్వం చేసిన తప్పును సరిదిద్దుకోవడానికి బాధిత ప్రజలనే దరఖాస్తుల పేరుతో కార్యాలయాల చుట్టూ తిప్పడం ఏమిటని ప్రశ్నించారు. 22ఏ భూముల వ్యవహారంపై తక్షణమే సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి, పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్‌నగర్‌లోని ఎం.జే. గార్డెన్స్‌లో 22ఏ నిషేధిత భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబాలతో నిర్వహించిన సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, గోరెటి వెంకన్న, సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### '98 శాతం భూములు తొలగించామన్నది అబద్ధం'

22ఏ జాబితా నుంచి 98 శాతం భూములను తొలగించామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెబుతున్న మాటలు వాస్తవం కాదని హరీశ్‌రావు ఆరోపించారు. అదే నిజమైతే వందలాది మంది బాధితులు తమ సమస్యలను చెప్పుకోవడానికి ఎందుకు వస్తున్నారని ప్రశ్నించారు. దశాబ్దాల క్రితం ఏర్పడిన కాలనీల్లోని పట్టా భూములను సైతం 22ఏ జాబితాలో చేర్చడం ప్రభుత్వ వైఖరికి నిదర్శనమన్నారు.

### 'కమీషన్ల కోసమేనా' రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలో చేర్చారు..

22ఏ భూముల వ్యవహారం వెనుక భారీ కమీషన్ల బాగోతం ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులను రాత్రికి రాత్రే నిషేధిత జాబితాలో చేర్చి, వాటిని తొలగించుకోవడానికి మళ్లీ కార్యాలయాల చుట్టూ తిప్పడం సరికాదన్నారు. కొందరు మధ్యవర్తులు, అధికారుల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడుతోందని ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి ప్రభుత్వం, సంబంధిత వ్యక్తుల అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది.



### '22 ఏ పై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఆందోళ'..

22ఏ సమస్య హైదరాబాద్‌కు మాత్రమే పరిమితం కాలేదని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో రైతులు, భూ యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. నిషేధిత జాబితాలో వ్యవసాయ భూములు చేరడంతో రైతులకు రుణాలు, వ్యవసాయ అవసరాలు, ఇతర లావాదేవీల విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కొన్ని గ్రామాల్లో పెద్ద మొత్తంలో భూములు నిషేధిత జాబితాలోకి వెళ్లినట్లు ఆరోపించారు.

### 'ప్రభుత్వ భూముల విక్రయంపై సమాధానం చెప్పాలి'

ప్రభుత్వ భూములను విక్రయిస్తున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు విమర్శలు చేశారు. హెచ్ఎండీఏ, టీజీఐఐసీ, హౌసింగ్ బోర్డు భూములతో పాటు ప్రజా అవసరాలకు ఉద్దేశించిన స్థలాలపైనా ప్రభుత్వం దృష్టి పెట్టిందని ఆరోపించారు. ప్రభుత్వ భూములను విచ్చలవిడిగా విక్రయిస్తే భవిష్యత్తులో ప్రజా అవసరాలకు భూమి మిగలదని అన్నారు. ముఖ్యమంత్రి కుటుంబానికి సంబంధించిన భూముల విషయంలో ఒక విధానం, సామాన్య ప్రజల ఆస్తుల విషయంలో మరో విధానం ఎందుకని హరీశ్‌రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి బంధువులకు విలువైన భూములు కట్టబెడుతున్నారంటూ చేసిన ఆరోపణలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### 'సెప్టెంబర్ 7న అసెంబ్లీలో గళమెత్తుతాం'...

22ఏ బాధితుల సమస్యలను సెప్టెంబర్ 7న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో బలంగా ప్రస్తావిస్తామని హరీశ్‌రావు ప్రకటించారు. బాధితుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే సభను స్తంభింపజేసే స్థాయిలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. నిషేధిత భూముల జాబితాను ప్రజలకు అందుబాటులో ఉంచాలని, వెబ్‌సైట్‌లో వివరాలను పారదర్శకంగా వెల్లడించాలని డిమాండ్ చేశారు. 22ఏ జాబితాలో భూములను చేర్చడానికి కారణాలు, నిర్ణయం తీసుకున్న అధికారులు, సంబంధిత రికార్డులు, తొలగింపు ప్రక్రియ తదితర అంశాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాలని కోరారు. సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి బాధ్యులను గుర్తించాలని, ప్రజలకు వాస్తవాలు వెల్లడించేందుకు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని తక్షణమే పదవి నుంచి తొలగించాలని ముఖ్యమంత్రిని కోరారు. ప్రజల ఆస్తుల పరిరక్షణలో ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించాలని, 22ఏ బాధితుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# ఆన్లైన్లో పంట నమోదు కార్యక్రమం..

**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజావి క్షణం**



ఆన్‌లైన్ పంట నమోదు (డిజిటల్ క్రాప్ సర్వే ) కార్యక్రమం ప్రభుత్వం నియమిం చిన పంట నమోదు సిబ్బంది పొలాలను సందర్శించి రైతు సాగు చేసిన పంట, సర్వే నంబర్ మరియు ఇతర వివరాలను నమోదు చేస్తారు. అని వ్యవసాయ అధికారి రాజేందర్ అగర్వాల్ మంగళవా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పంటల నమోదు ఆధారంగానే ప్రభుత్వం పంటల ఉత్పత్తులను కొనుగోలు చేయడం జరుగుతుంది. అని ఆయన చెప్పారు. రైతులందరూ పంట నమోదు సిబ్బంది తమ గ్రామానికి వచ్చినప్పుడు తమ పొలాల వద్ద అందుబాటులో ఉండి, సరైన పంట వివరాలను తెలియజేసి పంట నమోదు చేయించుకోగలరు. అని ఆయన కోరారు. పంట నమోదు చేయించుకోవడం ప్రతి రైతుకు ఎంతో ముఖ్యమైనది అని ఆయన అన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో దోహదపడతాయి..

**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా వీక్షణం**

నేటి సమాజంలో పర్యావరణ పరిరక్షణ కోసం ఒకరు కూడా ఎంతో దోహదపడతాయని వాటిని ప్రతి ఒకరు కూడా ఇంటి ముందు మొక్కలు నాటాలని అధికారులు కోరారు. మంగళవారము వన మహోత్సవం సందర్భంగా కౌకుంట్ల మండల పరిధిలోని తిరుమలాపురం గ్రామంలో అధికారులు మొక్కలు నాటారు. నాటిన ఒకరు కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, ఎపిఓ, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది వారు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 31న వేమూరు నియోజకవర్గంలో జాబ్ మేళా

### గోడపత్రాలను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ : వి వినోద్ కుమార్

**బాపట్ల : ఆగస్టు 25 ( ప్రజా వీక్షణం )**

ఏపీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా వేమూరు మండలంలో ఈ నెల 31 న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ : వి.వినోద్ కుమార్ తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో జాబ్ మేళా గోడ పత్రాలను ఆయన విడుదల చేశారు.నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు.యువత విద్యార్హతను బట్టి సుమారుగా రూ.10,000ల నుంచి రూ.20,000ల వరకు జీతం ఉంటుందని తెలిపారు. ఎస్.ఎస్.సి,ఇంటర్,ఐ టి ఐ , డిగ్రీ,డిప్లొమా,బి.టెక్,ఎం.బి.ఏ,పి.జి విభాగాలలో చదువుకున్న వారికి జాబ్ మేళా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. 18 నుండి 30 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ యువతీ,యువకులు హాజరు కావచ్చున్నారు.అభ్యర్థులు వారి బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు,పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చున్నారు.ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ నంబర్లను 7207218883, 9949326722, 9640695229 సంప్రదించాలన్నారు. ఉద్యోగాలు పొందదలిచిన అభ్యర్థులు https://naipunyam.ap.gov.in/ వెబ్ పోర్టల్ నందు రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్య అభివృద్ధి సంస్థ ప్రతినిధులు సురేష్, తదితరులు పాల్గొన్నారు.




## దేవరకద్ర తహసిల్దార్ కార్యాలయంలో సమయపాలన పాటించని అధికారులు..






**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా విక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో అధికారులు పూర్తిగా సమయపాలన పాటించడం లేదు. అధికారులు పదిన్నరకు రావాల్సిన వారు వారి ఇష్టం వచ్చినట్లుగా విధులకు హాజరవు తూ హాజరు రిజిస్టర్ లో సంతకాలు చేస్తున్నారు. మంగళవారం కొందరు అధికారులు మాత్రం విధులకు సక్రమ ంగా హాజరు కాకపోవడంతో వారి యొక్క కుర్చీలు ఖాళీగా దర్శనమి చ్చాయి. అధికారులు 11 గంటలకు విధులకు వచ్చారు. కార్యాలయాలకు ప్రజలు వచ్చినా కూడా అధికారులు మాత్రము సరైన సమయానికి రావడం లేదని దానివలన తాము అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొంతమంది అధికారులు 10:30 కు 11 గంటలకు విధులకు వస్తున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వస్తున్నాయి. అందుకు అధికారులు ఇప్పటినుంచైనా పద్ధతి మార్చుకొని సరైన సమయంలో విధులకు హాజరై ప్రజలకు సమస్యలు పరిష్కారం చేయాలని ప్రజలు ముక్త కంఠంతో కోరుతున్నారు. జిల్లా అధికారులు విధులకు సరైన సమయంలో వచ్చే విధంగా కార్యాలయంలో ఒక తంబు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే కార్యాలయంలో రైతులకు సంబంధించి రిజిస్ట్రేషన్ చేసే సమయంలో కాస్త ఇబ్బందులు ఎదురవుతున్నాయని అలా జరగకుండా ఉండేందుకు జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి








**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

**ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపు నిచ్చారు మంగళవారం రంగసాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగ ణంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహో త్సవంలో మంత్రి పాల్గొని మొక్కలు నాటారు. ప్రతి ఇంట్లో, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో విస్తృతంగా మొక్కలు నాటాలని, పుట్టినరోజులు, వివాహాలు వంటి శుభ కార్యాల్లో మొక్కలు నాటే సంప్రదాయాన్ని అలవర్చు కోవాలని సూచించారు. చెట్లను నరకకుండా కాపా డాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వరంగల్ జిల్లాలో 25 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటి వరకు 13 లక్షల మొక్కలు నాటినట్లు కలెక్టర్ సత్య శారద తెలిపారు. కార్యక్ర మంలో అధికారులు, విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటిన సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్..

**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా వీక్షణం**





దేవరకద్ర నియోజకవర్గంలో కౌకుంట్ల మండల కేంద్రంలగల రైతు వేదిక వద్ద మంగళవారం జరిగిన వ న మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం మాత్రమే కాదు... వాటిని సంరక్షించడం మనందరి బాధ్యత" అనే సంకల్పంతో కౌకుంట్ల గ్రామ సర్పంచ్ ఉల్లి నరేష్ కుమార్, మొక్కలు నాటడం జరిగింది. మొక్కలు నాటి, పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని చెట్లు మనకు స్వచ్ఛమైన గాలిని, నీడను అందించడంతో పాటు భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, ఎంపీడీవో శివప్రసాద్ , వ్యవసాయ అధికారి శివకుమార్ , ఎంపీఓ రమేష్ , పంచాయతీ కార్యదర్శి బుచ్చన్న, ఏపీఓ , మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు , నాయకులు కుర్వ కొండన్న, బెందుల ప్రభు, వార్డు మెంబర్లు శాంతం రవీందర్ రెడ్డి , కావలి లక్ష్మణ్ , సొంగని ఆనంద్ కుమార్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## డీ.ఏ.వి. జాతీయ క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లోని డీ.ఏ.వి. లక్ష్మీపతి సింఘానియా పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి డీ.ఏ.వి. జాతీయ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు.జూలై 24, 25 తేదీల్లో మీధానిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో హ్యాండ్‌బాల్ U/14 బాలికల విభాగంలో బంగారు పతకం, కరాటే U/14 బాలికల విభాగంలో ఒక బంగారు పతకం, ఒక కాంస్య పతకం, అలాగే బాక్సింగ్ U/14 విభాగంలో పతకం సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ అంబదాస్ రావు గారు, వ్యాయామ ఉపాధ్యాయులు బాలకృష్ణ మాట్లాడుతూ, విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని తెలిపారు. అక్టోబర్ నెలలో ఢిల్లీలో జరగనున్న డీ.ఏ.వి. జాతీయ క్రీడా పోటీల్లో కూడా విద్యార్థులు తమ ప్రతిభను చాటి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను పాఠశాల యాజమాన్యం, అధ్యాపక బృందం మరియు తల్లిదండ్రులు అభినందించారు. జాతీయస్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మరిన్ని పతకాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



## పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం: ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

### - పీ4 టీమ్ ఆధ్వర్యంలో జూన్--జులై నెలల న్యూస్‌లెటర్ ఘన ఆవిష్కరణ

### - ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యమన్న పోలవరం శాసనసభ్యులు



**బర్రింకలపాడు, ఆగస్టు 25:(ప్రజా వీక్షణం)**

పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంతో రూపొందించిన జూన్--జులై నెలల ప్రత్యేక న్యూస్‌లెటర్‌ను పోలవరం నియోజకవర్గ శాసనసభ్యులుచిర్రి బాలరాజు మంగళవారం ఘనంగా ఆవిష్కరించారు. బర్రింకలపాడు గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీ4 టీమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చాలా నివాసయుతంగా మరియు వైభవంగా జరిగింది. అలాగే గత రెండు నెలల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజల సమస్యల పరిష్కార వేదికలు, అలాగే సంక్షేమ పథకాల అమలు తీరుకు సంబంధించిన ముఖ్యమైన మైలురాళ్లను ఈ ప్రత్యేక న్యూస్‌లెటర్‌లో సమగ్రంగా పొందుపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విలేకరులతో మాట్లాడుతూ.. నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధి, ప్రతి గ్రామంలోనూ మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ఎలాంటి అవినీతికి తావులేకుండా, అత్యంత పారదర్శక పద్ధతిలో అర్హులైన ప్రతి ఒక్క పేద కుటుంబానికి అందాలనే సమున్నత ఉద్దేశంతోనే ఈ న్యూస్‌లెటర్‌ను ప్రజల ముందుకు తెచ్చినట్లు ఆయన వెల్లడించారు.ప్రజల సమస్యల సత్వర పరిష్కారం కోసం తాను నిత్యం అందుబాటులో ఉంటానని, నియోజకవర్గంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసేందుకు నిరంతరం శ్రమిస్తామని ఆయన ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పీ4 యంగ్ ప్రొఫెషనల్ జగదీశ్వరరావు, టీమ్ సభ్యుడు సాయి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com

## బోనమెత్తిన కౌకుంట్ల మండలంలో బోనాలసందడే సందడి...

### గల్లి గల్లి బోనం ఎత్తి.. వివిధ గ్రామాలలో ఘనంగా బోనాల పండుగ...

దేవరకద్ర,ఆగస్టు 25 ప్రజావిక్షణం



నియోజక వర్గం లో కౌకుంట్ల మండల కేంద్రంలో వివిధ గ్రామాలైన పుట్టపల్లి, రాజోలి, ఇస్రంపల్లి, కౌకుంట్ల లలో బోనాల పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో కూడా బోనాల పండుగ కార్యక్రమాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారి ఆలయాలకు మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి నెత్తిన బోనాలు ఎత్తుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి, అమ్మవారిని దర్శించుకుని కుటుంబాలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. బోనాల సందర్భంగా ఆలయాల పరిసరాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. మహిళలు భక్తి గీతాలు డప్పు చప్పట్లు శివశక్తుల పూనాకాలు, మంగళహారతులతో పండుగ వాతావరణం నెలకొంది సంప్రదాయాలకు ప్రతీక గా నిలిచే బోనాల పండుగను గ్రామస్తులు ఐక్యంగా నిర్వహిస్తూ, అమ్మవారి ఆశీస్సులు పొందారు. కౌకుంట్లలో బోనమెత్తిన భక్త జనం సందడే సందడి అన్నట్లుగా కౌకుంట్ల మండలం ఆధ్యాత్మిక, ఉత్సాహభరిత వాతావరణం కనిపించింది. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల సర్పంచ్ నరేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, ఉప సర్పంచ్ లక్ష్మీకాంతరావు, వార్డ్ మెంబర్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఆంజనేయులు, కొండన్న, నీలి ఆంజనేయులు, మెకానిక్ మహేష్, రాజు, పుట్టపల్లి సర్పంచ్ చెన్నకేశవులు, ఇస్రంపల్లి సర్పంచ్ కృష్ణయ్య, వివిధ గ్రామాల మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయి.. ఎంఈఓ బలరాం..

దేవరకద్ర ఆగస్టు 25 ప్రజా వీక్షణం

క్రీడల పట్ల మానసిక శారీరక ఉల్లాసాన్ని ఇస్తాయని మండల విద్యాధికారి బలరాం సూచించారు. జాతీయ క్రీడ దినోత్సవం పురస్కరించుకొని దేవరకద్ర బాలుర పాఠశాలలో దేవరకద్ర మండలం ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు క్రికెట్ టోర్నమెంట్ ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ క్రీడలు మానసికఉల్లాసాన్నిస్తాయని శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని, విద్యతోపాటు క్రీడలు ఉంటే విద్యార్థుల ఏకాగ్రత చదువుల మీద శ్రద్ధ పెంపొందుతాయని క్రీడ పోటీలను ఉద్దేశించి మండల విద్యాధికారి తెలిపారు .ఈ కార్యక్రమంలో దేవరకద్ర బాలురన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగం,బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగేంద్రమ్మ, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల పీఈటీలు ఉపాధ్యాయులుపాల్గొన్నారు. పీఈటీలు అన్వర్ పాషా కనకప్ప తదితరులు పాల్గొన్నారు.






## ఐపిఎస్ అధికారిపై క్రమశిక్షణ చర్యలు

అమరావతి,ఆగస్ట్25( ప్రజా వీక్షణం ):

సస్పెన్షన్‌లో ఉన్న ఐపీఎస్ అధికారి ఎన్.సంజయ్‌పై క్రమశిక్షణ చర్యలకు ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. గతంలో ఆయన అగ్నిమాపకశాఖ, సీఐడీ విభాగాల్లో విధులు నిర్వర్తించారు. సర్వీసు నిబంధనలు, క్రమశిక్షణ ఉల్లంఘనలపై ప్రభుత్వం రాతపూర్వక వివరణ కోరగా సంజయ్ ఇవ్వలేదు. దీంతో ఆయనపై సాధారణ విచారణ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. విచారణాధికారిగా హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్‌ను సీఎస్ సాయిప్రసాద్ నియమించారు. నిర్ణీత గడువులోపు విచారణ నిర్వహించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. గతేడాది జనవరిలో సంజయ్‌ను ప్రభుత్వం సస్పెండ్ చేసింది. తన పరిధిలో లేకపోయినా రూ. 1.20కోట్ల వరకు చెల్లింపులు చేసినట్లు ఆయనపై అభియోగాలు ఉన్నాయి. ఈ క్రమంలో 8 అంశాలను ప్రస్తావిస్తూ వివరణ ఇవ్వాలని ప్రభుత్వం సంజయ్‌ను ఆదేశించింది. ఆయన స్పందించ కపోవడంతో విచారణ నిర్వహించాలని ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది.

## నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టుల పేరుతో మోసం నిందితుడి అరెస్ట్

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)

నకిలీ క్యాటరింగ్ కాంట్రాక్టు ల పేరుతో హాస్టల్ యజ మానులను మోసం చేస్తు న్న అంతర్‌జిల్లా సైబర్ నిందితుడిని హన్మకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రముఖ ఐటీ కంపెనీ ప్రతి నిధినని పరిచయం చేసు కుని, ఉద్యోగులకు ఆహా రం సరఫరా చేసే కాంట్రాక్టు లు ఇప్పిస్తానని నమ్మించి డబ్బులు వసూలు చేసిన ట్లు పోలీసులు తెలిపారు.నిందితుడిపై వరంగల్ కమిషనరేట్ పరిధిలో 10 కేసులు, ఇతర జిల్లాల్లో 7 కేసులు కలిపి 23 కేసులు నమోదైనట్లువెల్లడించారు. అదనంగా 6 సైబర్ ఫిర్యాదులు కూడా ఉన్నాయి. మొత్తం రూ. 36.99 లక్షల మోసం జరగగా, రూ. 13. 09 లక్షలు హోల్డ్ చేసినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడి నుంచి 3 మొబై ల్ ఫోన్లు, 3 సిమ్ కార్డులు, బ్యాంకు పాస్‌బుక్స్, చెక్ బుక్, ఏటీఎం కార్డులు, డైరీ స్వాధీనం చేసుకున్నారు. ప్రజలు గుర్తుతెలియని వ్యక్తుల క్యాటరింగ్, ఉద్యో గ లేదా వ్యాపార ఆఫర్లను నమ్మి డబ్బులు బదిలీ చేయవద్దని, సైబర్ మోసా నికి గురైతే వెంటనే 1930 కు ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.




## అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)

పంచాయతీరాజ్ ఇంజనీ రింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనుల ను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలె క్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించా రు. గ్రామపంచాయతీ, అంగన్వాడీ, వీవో భవనా లు, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల టాయిలెట్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్ తదితర పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వ హించారు. ఇంకా ప్రారంభం కాని పనులను వెంటనే ప్రారంభించాలని, చిన్న కారణాలతో పనులను ఆలస్యం చేయవద్దని సూచించారు. కమ్యూనిటీ సోక్ పిట్స్ వల్ల మురుగు నీరు భూమిలోకి ఇంకి, గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. వీటి ప్రయోజనా లపై ప్రజలకు అవగాహన కల్పించి మరిన్ని సోక్ పిట్స్ నిర్మించేలా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. అభివృద్ధి పనులపై వారం రోజుల్లో మరోసారి సమీక్ష నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.



## నీట్--పీజీ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 ( ప్రజా వీక్షణం న్యూస్)

ఆగస్టు 30న నిర్వహించ నున్న నీట్--పీజీ 2026 ప్రవేశ పరీక్షను ప్రశాంతం గా, పారదర్శకంగా నిర్వ హించేందుకు అన్ని ఏర్పా ట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలె క్టర్లను ఆదేశించారు. మంగ ళవారం వీడియో కాన్ఫరె న్స్ ద్వారా కలెక్టర్లతో సమీ క్ష నిర్వహించారు. హనుమ కొండ నుంచి సీపీ శ్వేత, కలెక్టర్ చాహత్ బాజ్ పాయి పాల్గొన్నారు. రాష్ట్రంలోని 14 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో 17, 627 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నం దున తాగునీరు, మరుగు దొడ్లు, విద్యుత్, జనరేటర్ బ్యాకప్, వెంటిలేషన్ తది తర సదుపాయాలను సిద్ధం చేయాలని సూచిం చారు. నిషేధిత ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించ రాదని, ప్రశ్నాపత్రాల భద్ర తకు పటిష్ట చర్యలు చేప ట్టాలని ఆదేశించారు. అలాగే రాష్ట్రంలోని 27 ప్రత్యేక పర్యాటక ప్రాంతాల ను ప్రాధాన్యతా ప్రాతిపది కన అభివృద్ధి చేసి, రహ దారులు, పార్కింగ్, తాగు నీరు, మరుగుదొడ్లు, విద్యు త్, పారిశుద్ధ్య సదుపాయా లను మెరుగుపరచాలని సీఎస్ సూచించారు. వర్షా భావ పరిస్థితుల నేపథ్యం లో పంటలు, సాగు, తాగు నీటి లభ్యతను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లను ఆదేశించారు.





## ముప్పాలలో ఘనంగా మధ్య వర్తిత్వంపై అవగాహన సదస్సు!

### కోర్టు కేసులకు స్వస్తి.. సామరస్యపూర్వక పరిష్కారమే ముఖ్యం

నందిగామ, ఆగస్టు 25 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాల గ్రామ సచివాలయంలో మెడియేషన్ కాన్సిలియేషన్ ప్రాజెక్ట్ 90 డేస్ ప్రోగ్రాములో భాగంగా మధ్యవర్తిత్వం (మెడియేషన్) యొక్క ప్రాముఖ్యత, ప్రయోజనాలు మరియు వివాదాలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కోర్టుల్లో కేసుల పెండింగ్‌ను తగ్గించడంతో పాటు, ఇరుపక్షాల సమ్మతితో త్వరితగతిన, స్నేహపూర్వకంగా మరియు ఖర్చు తగ్గించే విధంగా వివాదాల పరిష్కారానికి మధ్యవర్తిత్వం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ సెక్రెటరీ ఎస్. వరలక్ష్మి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షేక్ రియాజ్, బార్ అసోసియేషన్ సెక్రెటరీ చెరుకుమల్లి రామారావు, ఎస్సై ధర్మరాజు, మీడియేషన్ న్యాయవాది షేక్ ఆజాద్, న్యాయవాదులు కొనకంచి శ్రీనివాసరావు, కొమ్మినేని మౌలేశ్వరరావు, అప్పాజీ, బెజవాడ గోపి, గ్రామ పెద్దలు నల్లని ప్రసాద్, రేళ్ళ కోటేశ్వరరావు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## జగన్మోహన్ రెడ్డిని కలిసిన తాడేపల్లిగూడెం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త వడ్డీ రఘురాం

తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజా వీక్షణం)



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం జరిగిన నియోజకవర్గాల సమన్వయకర్తల సమావేశంలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త వడ్డీ రఘురామ్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజ కవర్గంలో పార్టీ కార్యకలాపాల తీరుతె న్నులు, క్షేత్రస్థాయిలో పార్టీ పరిస్థితి, నాయకులు, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై పార్టీ తరఫున చేపడుతున్న కార్యక్రమాలపై అధినేతకు వివరించినట్లు తెలిపారు. తాడేప ల్లిగూడెం నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలతో కలిసి సమష్టిగా పనిచేస్తామని వడ్డీ రఘురామ్ నాయుడు తెలిపారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. అధినేత జగన్మోహన్ రెడ్డి సూచనలు, సలహాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని వడ్డీ రఘురామ్ నాయుడు వెల్లడించారు.

## ఎన్టీఆర్ జిల్లాలో అట్టహాసంగా వివాహ వేడుక.. నూతన వధూవరులను ఆశీర్వదించిన నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య

పెద్దాపురం, ఆగస్టు 25 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో మంగళవారం నాడు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగిన ఒక వివాహ వేడుకకు నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా విచ్చేశారు. గ్రామానికి చెందిన ప్రముఖులు ఇంజమూరి లక్ష్మణరావు కుమారుడి వివాహ మహోత్సవం ఈ వేడుకలో భాగంగా కనులపండువగా నిర్వహించబడింది. ఈ శుభకార్యానికి స్థానిక కూటమి నాయకులతో కలిసి విచ్చేసిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, నూతన వధూవరులను స్వయంగా కలిసి అక్షింతలు వేసి మనసారా ఆశీర్వదించారు. నూతన వధూవరులు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, వారి భవిష్యత్తు సుభిక్షంగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుండి విచ్చేసిన కూటమి పార్టీల ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు అలాగే వధూవరుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన జంటకు తమ అపూర్వమైన శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుక సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొనగా, అతిథులు నూతన దంపతులను ఘనంగా అభినందించారు.



# వైయస్ఆర్‌సీపీ సమన్వయ సమావేశం: లిమాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రేణుల సంసిద్ధత

## సమన్వయ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

తాడేపల్లి, ఆగష్టు 25 (ప్రజా వీక్షణం):



రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలకమైన మరియు సంచలన పరిణామాల నడుమ, వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల ముఖ్యనేతలతో తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నాడు అత్యంత ప్రతిష్టాత్మకమైన సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ అత్యున్నత స్థాయి సమావేశానికి పోలవరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజుతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి విచ్చేసిన పలువురు సీనియర్ నాయకులు, జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిలు పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని దిగ్విజయంగా పూర్తి చేశారు. రాబోయే కాలంలో అత్యంత ప్రాధాన్యత సంతరించుకోనున్న స్థానిక సంస్థల ఎన్నికలను వ్యూహాత్మకంగా, సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఈ సమావేశాన్ని ఒక బలమైన వేదికగా మలుచుకోవాలని పార్టీ శ్రేణులకు అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి స్పష్టమైన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేస్తూ పలు కీలకమైన సూచనలు, సలహాలు అందించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత కోసం అనుసరించాల్సిన రాజకీయ ప్రణాళికలను సమగ్రంగా వివరించారు.గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పార్టీ శ్రేణులంతా ఎలాంటి విభేదాలకు, మనస్పర్థలకు ఏమాత్రం తావులేకుండా పూర్తి సమన్వయంతో, ఒకేతాటిపై నిలబడి సమష్టిగా పనిచేయాలని ఆయన గట్టిగా స్పష్టం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయమే ఏకైక లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన రాజకీయ వ్యూహాలు, ప్రచార సరళిపై నాయకులకు తగిన మార్గదర్శనం చేస్తూ ముందుకు నడిపించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అంకితభావంతో కష్టపడే ప్రతి ఒక్క కార్యకర్తకు అన్ని విధాలా అండగా నిలవాలని ముఖ్యనేతలను ప్రత్యేకంగా ఆదేశించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధించేలా ఇప్పటి నుంచే పార్టీ యంత్రాంగాన్ని మరింత అప్రమత్తం చేసి క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో సమాయత్తం చేయాలని ఈ సమావేశంలో మరోసారి ఉద్ఘాటించారు.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర కో ఆర్డినేటర్లు, ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జిలు, జిల్లా అధ్యక్షులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏలూరు జిల్లా అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు, ఏలూరు నియోజకవర్గ ఇంచార్జి మామిళ్ళపల్లి జయప్రకాష్ (జేపీ), చింతలపూడి ఇంచార్జి కంభం విజయరాజు, పోలవరం నియోజకవర్గం ఇంచార్జి తెల్లం బాలరాజు, ఉంగుటూరు నియోజకవర్గ ఇంచార్జి పుప్పాల వాసు బాబు తదితరులు అధినేతను మర్యాదపూర్వకంగా కలిసి ప్రాంతీయ అంశాలపై, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

# విద్యుత్ ప్రమాదాల్లో మృతి చెందిన పశువుల యజమానులకు పరిహారం చెక్కుల పంపిణీ..

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పరిధిలో విద్యుత్ ప్రమాదాల కారణంగా మృతి చెందిన పశువుల యజమానులకు పరిహారం అందించే కార్యక్రమంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) శ్రీ జాడే ఉత్తమ్ కుమార్ మరియు ఎ డి ఎ ఆపరేషన్స్ సిర్పూర్-కాగజ్‌నగర్ ఇర్ఫాన్ అహ్మద్ ఎ డి ఎ ఆపరేషన్స్ కౌటాల పరిహారం చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దహెగాం మండలం కి చెందిన దుర్గం పురుషోత్తం కు విద్యుత్ ప్రమాదంలో గేదె మృతి చెందినందుకు రూ.40,000/- పరిహారం చెక్కును అందజేశారు. అదేవిధంగా సిర్పూర్ (టి) మండలానికి చెందిన పి. అంకన్న గారికి విద్యుత్ ప్రమాదంలో మేక మృతి చెందినందుకు నిబంధనల ప్రకారం 7000/- పరిహారం చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జాడే ఉత్తమ్ కుమార్ గారు మాట్లాడుతూ, విద్యుత్ ప్రమాదాల వల్ల పశువులు మృతి చెందిన సందర్భాల్లో బాధితులకు నిబంధనల ప్రకారం సకాలంలో పరిహారం అందించి ఆర్థికంగా చేయూతనివ్వడం విద్యుత్ శాఖ బాధ్యత అని తెలిపారు. ప్రజలు విద్యుత్ లైన్లు, విద్యుత్ స్తంభాలు మరియు తెగిపడిన తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలని తెలియచేశారు.



# అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అట్టహాసంగా 'వన మహోత్సవ' వేడుకలు.. అటవీ శాఖ ఆధ్వర్యంలో పచ్చదనం కోసం కదలివచ్చిన అధికారులు, ప్రజలు!





అశ్వారావుపేట, ఆగస్టు 25:(ప్రజా వీక్షణం)

భూదేవిని పచ్చని హారాలతో ముంచెత్తే లక్ష్యంతో, పర్యావరణ పరిరక్షణను కాపాడే బృహత్తర సంకల్పంతో అశ్వారావుపేట మండలం ఉట్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో 'వన మహోత్సవ' కార్యక్రమం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో జరిగింది. ఉట్లపల్లి అటవీ శాఖ (ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్), వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు అందరూ కలిసికట్టుగా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం విశేషం. హరిత తెలంగాణ, గ్రీన్ ఇండియా కలను సాకారం చేసే దిశగా అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణలో స్థానికులు ఈ వేడుకను విజయవంతం చేశారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారు స్వయంగా మొక్కలు నాటి 'వన మహోత్సవ' కార్యక్రమాన్ని ప్రారంభించి, అందరిలోనూ ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఆయన సభికులనుద్దేశించి మాట్లాడుతూ.. మొక్కల పెంపకం యొక్క ప్రాముఖ్యతను, అడవుల సంరక్షణ అవశ్యకతను వివరించారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువును అందించే జీవనదాతలుగా మొక్కలను భావించి, వాటిని పొత్తిళ్లలో పెట్టుకుని సంరక్షించినంత అపురూపంగా చూసుకోవాలని ఆయన హితవు పలికారు.ఈ అద్భుతమైన వన మహోత్సవ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఎస్.లక్ష్మి కుమారి రామకృష్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సత్యనారాయణ, ఎంపీవో రామ్ రెడ్డి, జూపల్లి ప్రమోద్, కౌన్సెలర్ హరిబాబు, దివాకర్, కోలా లక్ష్మి నారాయణ, కాసాని పద్మ శేఖర్, అటవీ శాఖ (ఫారెస్ట్) అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల ప్రభుత్వ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు మరియు చుట్టుపక్కల గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. పచ్చని చెట్లతోనే మానవ మనుగడ ఆధారపడి ఉందని, అడవులను రక్షించుకోవాలని అందరూ ప్రతిజ్ఞ చేస్తూ ఈ వేడుకను ముగించారు.

# రమాదేవి ఉపాధ్యాయురాలు ని సన్మానిస్తున్న టీఎస్ యుటిఎఫ్ దేవరకద్ర మండల కమిటీ..

దేవరకద్ర ఆగస్టు 25 ప్రజావిక్షణం

మండల కేంద్రంలోఎంపీ పి ఎస్ దేవరకద్ర ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఉద్యోగ విరమణ కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. పదవి విరమణ పొందిన ఉపాధ్యాయురాలికి తోటి ఉపాధ్యాయులు శాలువతో ఘనంగా సన్మానించారు. వారిని టీఎస్ యుటిఎఫ్ మహబూబ్నగర్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, ఎఫ్ డబ్ల్యూ ఎఫ్, జిల్లా (టీఎస్ యుటిఎఫ్)కార్యదర్శి అజయ్, దేవరకద్ర మండల ప్రధాన కార్యదర్శి డి. కృష్ణ. అనంతరం జిల్లా కార్యదర్శి ఎం .వేణుగోపాల్ మాట్లాడుతూ రమాదేవి మేడం విధుల పట్లా చాలా అంకితభావంతో పనిచేసేవారని కొనియాడారు, ఆమె 2024 జూలైలో జరిగిన బదిలీలో ఈ మండలానికి రావడం జరిగిందని ఈ అనతి కాలంలోనే మండలంలోని అందరరూ ఉపాధ్యాయుల చురాభిమానం,అభినందనలు పొందారని వారు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మండల విద్యాధికారి పి. బలరాం, కోయిల్ సాగర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు కె . రమేష్ నాయక్ మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కుక్కునూరు మండలంలో అటవీ సంపద విధ్వంసం.. చెట్లను కాల్చేసి అక్రమ సాగు!

కుక్కునూరు:ఆగష్టు 25(ప్రజా వీక్షణం)



ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం కొండపల్లి గ్రామ పరిధిలోని అటవీ భూముల్లో అక్రమార్కుల ఆగడాలు మితిమీరుతున్నాయి. పచ్చని అడవిని నరికి, విలువైన సంపదను ధ్వంసం చేస్తూ అక్రమ సాగుకు తెరలేపిన వైనం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. కొండపల్లి అటవీ ప్రాంతంలో అక్రమార్కులు చట్టాలను లెక్కచేయకుండా రెచ్చిపోతున్నారు. అటవీ భూములను ఆక్రమించి, భారీ ఎత్తున చెట్లను నరికివేయడమే కాకుండా.. మిగిలిన చెట్ల మొద్దులను అగ్నికి ఆహుతి చేస్తున్నారు. ఆ భూములను చదును చేసి పత్తి వంటి వాణిజ్య పంటలను సాగు చేస్తున్న దృశ్యాలు ప్రస్తుతం స్పష్టంగా వెలుగులోకి వచ్చాయి. ఒకవైపు కాలిపోయిన నల్లటి చెట్ల మొద్దులు, మరోవైపు పచ్చని పంటల సాగు కనిపిస్తుండటం అటవీ సంపద విధ్వంసానికి నిదర్శనంగా నిలుస్తోంది.అటవీ చట్టం ప్రకారం అటవీ భూమిని ఆక్రమించడం, అందులోని చెట్లను నరకడం, కాల్చడం పూర్తిగా నేరం. అయితే, ఇంత జరుగుతున్నా స్థానిక అటవీ శాఖ (ఫారెస్ట్) అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదని, చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానిక గిరిజనులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఉదాసీన వైఖరి వల్లే అక్రమార్కులు మరింత రెచ్చిపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి.ఈ దారుణ ఘటనపై జిల్లా ఉన్నతాధికారులు మరియు ఫారెస్ట్ శాఖాధికారులు తక్షణమే స్పందించాలని కొండపల్లి ప్రాంత ప్రజలు, స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో ప్రత్యక్ష విచారణ చేపట్టి, ప్రభుత్వ భూములను ఆక్రమించి సాగు చేస్తున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే, బాధ్యతారహితంగా వ్యవహరించి విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించిన అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# పూలాజీ బాబా జయంతి వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు....

## భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి: జిల్లా కలెక్టర్ కె. హరిత..

సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి: ఆగస్టు 25 (ప్రజా వీ క్షణం న్యూస్ )

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పాట్నాపూర్ లో సద్గురు పూలాజీ బాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు, వేడుకలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జయంతి వేడుకల ఆహ్వాన కమిటీ ప్రతినిధులతో కలిసి పూలాజీ బాబా జయంతి వేడుకల గోడప్రతులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 30న జైనూర్ మండలం పట్నాపూర్‌లో శ్రీ శ్రీ శ్రీ సద్గురు పూలాజీ బాబా జయంతి వేడుకలను వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు, పారిశుద్ధ్యం, వసతులు తదితర అంశాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పూలాజీ బాబా సంస్థాన్ ట్రస్ట్ అధ్యక్షుడు ఇంగ్లే కేశవ్, సభ్యులు విష్ణు, కైలాష్, నారాయణ, ఆహ్వాన కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.




# నందిగామ జెడ్పీ హైస్కూల్‌లో ఘనంగా 120 రోజుల కార్యక్రమంపై అవగాహన సదస్సు!

## తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమన్వయంతోనే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు: సీడీపీఓ లక్ష్మీ భార్గవి

నందిగామ, ఆగస్టు 25 (ప్రజా వీక్షణం):

ఎన్టీఆర్ జిల్లా నందిగామ జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థుల విద్యాభివృద్ధి, అభ్యసన సామర్థ్యాల మెరుగుదలే లక్ష్యంగా "120 రోజుల కార్యక్రమం"పై తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. నందిగామ ప్రాజెక్టు సీడీపీఓ లక్ష్మీ భార్గవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల విద్యాభివృద్ధి, అభ్యసన సామర్థ్యాల మెరుగుదల కోసం పాఠశాల స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కీ రిసోర్స్ పర్సన్ (కృప్) ఆధ్వర్యంలో 120 రోజుల కార్యాచరణ ప్రణాళికను సవివరంగా వివరించారు. విద్యార్థుల అభ్యసన స్థాయిని మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, పాఠశాల-తల్లిదండ్రుల సమన్వయం మరియు విద్యార్థుల పురోగతిని ఎప్పటికప్పుడు పరిశీలించడం వంటి కీలక అంశాలపై చర్చించారు. అలాగే, డీఆర్పీల సహకారంతో ఈ కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇద్దరూ సమన్వయంతో కలిసి పనిచేయాలని నిర్వాహకులు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ వెంకట్రావమ్మ, ఎస్కే తారభి, బీవీ రాజ్యలక్ష్మి, నాగరాజు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజావీక్షణం
దినపత్రిక
GENERAL NEWS
26 బుధవారం ఆగస్టు 2026
www.prajaveekshanam.in

# ప్రయాణికుల భద్రతే మనందరి ప్రథమ కర్తవ్యం

## నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు: ట్రాఫిక్ పోలీసులు హెచ్చరిక

**నందిగామ, ఆగస్టు 25 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా చందర్లపాడు రోడ్డులోని ఆటో స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ల కోసం ఒక అవగాహన సదస్సు నిర్వహించారు. సురక్షిత ప్రయాణం -- ట్రాఫిక్ నిబంధనల పాటనే ధ్యేయంగా సాగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు డ్రైవర్లకు పలు కీలక సూచనలు చేశారు. ఆటో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించడం వల్ల అదుపుతప్పి ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కాబట్టి ఓవర్ లోడింగ్‌కు స్వస్తి పలకాలని స్పష్టం చేశారు. అలాగే డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్లు మాట్లాడటం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి చర్యలు క్షణంలో ప్రాణాలను బలిగొంటాయని హెచ్చరించారు. ర్యాష్ అండ్ నెగ్లిజెంట్ డ్రైవింగ్‌కు దూరంగా ఉంటూ, నిర్ణీత వేగ పరిమితులు పాటించాలని, రోడ్డుపై లేన్ డిసిప్లిన్ క్రమం తప్పకుండా పాటించాలని కోరారు. వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలు ఎప్పుడూ చెల్లుబాటులో ఉండేలా చూసుకోవాలని, ఇతర వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నడపాలని సూచించారు.పోలీసుల సూచనలపై ఆటో డ్రైవర్లు సానుకూలంగా స్పందించారు. ఇకపై ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణలో పోలీసులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రయాణికుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, నిబంధనలపై అవగాహన కల్పించడంతో పాటు వాటి అమలుపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని నందిగామ ట్రాఫిక్ పోలీసులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# పాఠశాలలో మొక్కలు నాటిన అధికారులు..

**దేవరకద్ర,ఆగస్టు 25 ప్రజావి క్షణం**

దేవరకద్ర ప్రాథమిక పాఠశాలలో వన మహోత్సవ కార్యక్రమం సందర్భంగారాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మంగళవారం దేవరకద్ర ప్రాథమిక పాఠశాల ఏం ఆర్ సి లో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి బలరాం మరియు బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి నాగేంద్రమ్మ మొక్కలు నాటి వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు .పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడం భావితరాలకు స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం ప్రతి ఒక్కరు బాధ్యతని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని మండల విద్యాధికారి సూచించారు. విద్యతోపాటు పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్సి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ఉపాధ్యాయులు సుదర్శన్ గౌడ్, జయమ్మ, రాణి పాల్గొన్నారు.



# హరితహారం మణిహారం..

**దేవరకద్ర ఆగస్టు 25 ప్రజావి క్షణం**

మండల పరిధిలోని గూరకొండ గ్రామంలో మంగళవారం వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా గ్రామ సర్పంచ్ దాసరి చినమ్మ ఉషనప్ప, మొక్కలు నాటారు. మరియు పంచాయతీ సెక్రటరీ రాఘవేందర్, ఎఫ్ ఏ ఉషనప్ప,వార్డ్ మెంబెర్స్ శ్రీనివాసులు, తిరుపతయ్య, మరియు ప్రాథమికొన్నత పాఠశాల హెచ్ఎం నరేంద్ర శర్మ, ఉపాధ్యాయులు విద్యార్థులతో గ్రామములో ర్యాలీ తీసి వన మహోత్సవ ములో ప్లాంటేషన్ చెట్లు నాటి నీళ్లు పోయడం జరిగింది. స్కూల్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# మణుగూరులో ఘనంగా వనమహోత్సవం: పచ్చదనం పెంపే లక్ష్యంగా మొక్కలు నాటిన ప్రజాప్రతినిధులు, వైద్యులు

**మణుగూరు ఆగస్టు 25(ప్రజా వీక్షణం):**

భూమిని పచ్చదనంతో కళకళలాడించాలనే సత్సంకల్పంతో, ఆకుపచ్చ తెలంగాణ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న వనమహోత్సవ కార్యక్రమం మణుగూరులో అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఇందులో భాగంగా మణుగూరు ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆసుపత్రి ప్రాంగణంలో ప్రత్యేకంగా మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే స్థానిక ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వారు ఆసుపత్రి ఆవరణలో స్వయంగా మొక్కలను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నేటి సమాజంలో కాలువలను అరికట్టడానికి, స్వచ్ఛమైన గాలిని అందించడానికి మొక్కల పెంపకం ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరు తమ నివాసాలు, కార్యాలయాల చుట్టూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు.ఈ వనమహోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి బాబు, ఆత్మ కమిటీ డైరెక్టర్ కొమరం రామ్మూర్తి తదితరులు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. అలాగే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర పారామెడికల్ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పచ్చటి చెట్లతో సుందరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా శ్రమించారు. పర్యావరణాన్ని కాపాడటం అంటే భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడమేనని ఈ సందర్భంగా వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం స్థానికంగా అందరి ప్రశంసలను అందుకుంది.



# మూకమామిడిలో ఘనంగా వన మహోత్సవం: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి -- సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి

**ములకలపల్లి ఆగస్టు 25(ప్రజా వీక్షణం)**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామూహిక బాధ్యత అని, భావి తరాల మనుగడ కోసం ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మూకమామిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి పిలుపునిచ్చారు.ములకలపల్లి మండల పరిధిలోని మూకమామిడి గ్రామ పంచాయతీలో మంగళవారం 'వన మహోత్సవ' కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి స్వయంగా మొక్కలు నాటి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని ఏకలవ్య పాఠశాల, గుట్టగూడెం పాఠశాల, సాయిరాంపురం పాఠశాల, యర్రప్ప గుంపు పాఠశాల, మొగరాలగుప్ప పాఠశాల మరియు గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.?అనంతరం, వన మహోత్సవంలో భాగంగా కిసారి రామజోగి, శ్రీను రైతు పొలాల్లో పామాయిల్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్ననాటి నుంచే మొక్కల ప్రాముఖ్యతను గ్రహించాలని సూచించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో కంపోస్ట్ షెడ్‌లో ఉత్పత్తి అవుతున్న సేంద్రీయ ఎరువుల ద్వారానే ఈ మొక్కలను ఆరోగ్యకరంగా పెంచి పోషించనున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దోమల అరుణ్ కుమార్, ఏకలవ్య ప్రిన్సిపల్ విజయ్ కుమార్, అడవి శాఖ అధికారిని నాగమణి, ప్రధానోపాధ్యాయులు జి. బద్రు నాయక్, అజ్మీర లలిత, ఉపాధ్యాయులు బి. లక్ష్మణ్, ఏ. శ్రీను, కె. రాంబాబు, జి. కృష్ణ, వాడే రామచంద్ర, బాబూలాల్, జి. శ్రీను, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ దుర్గ, లాలు, అంగన్వాడీ టీచర్లు జయ, రమాదేవి, వీబీజీ రామ్‌జీ సిబ్బంది కీసరి గోపాల్ రావు, రామజోగి, వెంకటేష్, రైతులు రామజోగి, శ్రీను, వెంకటేష్, బాబురావు, అలాగే విద్యార్థులు, గ్రీన్ అంబాసిడర్లు, పారిశుధ్య సిబ్బంది గ్రామ పెద్దలు కీసరి గోపయ్య, మడకం నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



# లారీ క్లీనర్ అదృశ్యం

**ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)**



హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో లారీ క్లీనర్ కొమ్ము కూరి రమేష్ (42) అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసిదర్యాప్తు చేస్తున్నారు. ఆగస్టు 22న తెల్లవారుజామున ఎస్ఆర్ కందిగట్ల--అనంతసాగర్ రోడ్డుపై లారీ నిలిపిన సమయంలో మలవిసర్జనకు వెళ్తున్నానని చెప్పి వెళ్లిన రమేష్ తిరిగి రాలేదు. బంధువులు, తెలిసిన ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కుమారుడు రోషన్ కుమార్ ఫిర్యాదు చేశాడు. రమేష్ ఎత్తు 5.4 అడుగులు, తెల్ల ని రంగు, అదృశ్యమైనప్పు డు ఎరుపు--నలుపు గళ్ల చొక్కా ధరించి ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ 8712685015, ఎస్ఐ 8712685098 నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# బీసీల హక్కుల కోసం బీపీ మండల్ పోరాటం చిరస్మరణీయం

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజా వీక్షణం)**



బీసీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు బిందేశ్వరి ప్రసాద్ మండల్ (బీపీ మండల్) అని పలువురు బీసీ నాయకులు కొనియాడారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో బీపీ మండల్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం తాడేపల్లిగూడెం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గ అధ్యక్షులు కేశవభట్ల విజయ్ మాట్లాడుతూ సామాజికంగా, విద్యాపరంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి బీపీ మండల్ చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని కొనియాడారు. బీసీలకు రాజ్యాంగబద్ధ హక్కులు, సమాన అవకాశాల కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. పెంటపాడు మండల అధ్యక్షులు కాజులూరి దుర్గా మల్లేశ్వరరావు మాట్లాడుతూ కమిషన్ ద్వారా వెనుకబడిన వర్గాల సమస్యలను దేశవ్యాప్తంగా వెలుగులోకి తీసుకొచ్చి సామాజిక న్యాయం కోసం బలమైన పునాది వేసిన మహానుభావుడు బీపీ మండల్ అని శ్లాఘించారు. బీసీ వర్గాల అభివృద్ధికి బీపీ మండల్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వివరించారు. జిల్లా ఉపాధ్యక్షులు బండారు బెనర్జీ బాబు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడి బీసీల రిజర్వేషన్ పితామహుడుగా బీపీ మండల్ గుర్తింపు పొందారని కీర్తించారు. దేశంలో జనాభా దామాషా ప్రకారం ప్రజలందరికీ రాజ్యాంగ ఫలాలు అందాలని మండల్ పోరాటం చేశారని వివరించారు. అనంతరం నాయకులు బీపీ మండల్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని బీసీ వర్గాలకు విద్య, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక అభివృద్ధిలో సమాన అవకాశాల కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.బీపీ మండల్ ఆశయాలే సామాజిక న్యాయానికి మార్గదర్శకం --- బీసీల అభ్యున్నతే మన లక్ష్యమని వివరించారు. ముందుగా బీపీ మండల్ విగ్రహానికి పులమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత ప్రమాణాలతో జూనియర్ కళాశాల భవన నిర్మాణం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం ప్రతినిధి ఆగస్టు 25 (ప్రజా వీక్షణం)**

తాడేపల్లిగూడెం పట్టణంలోని గణేష్‌నగర్‌లో పీ4 విధానంలో ప్రజల భాగస్వామ్యంతో ఆధునిక వసతులతో నిర్మిస్తున్న జూనియర్ కళాశాల భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. రూ. 2.55 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ఆధునిక వసతులతో కళాశాల భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి ఉన్నత విద్యకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కళాశాల భవన నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణానికి ప్రజలు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని కొనియాడారు. ప్రజల భాగస్వామ్యంతో చేపడుతున్న పీ4 అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గానికి మరింత ప్రయోజనం చేకూరుస్తాయని, ఈ విధానంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.విద్యా రంగంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని, విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా కళాశాల భవనాన్ని అన్ని సౌకర్యాలతో తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు.



# కొనసాగుతున్న అఖండ భజన..

**దేవరకద్ర. ఆగస్టు 25ప్రజా విక్షణం**

దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఉన్న శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి ఆలయంలో శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా అఖండ దీపారాధన, మరియు భజన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రావణమాసంలో ప్రతి సంవత్సరం స్వామివారి ఆలయంలో 41 రోజులపాటు అఖండ దీపారాధన పెట్టడం అనావాతిగా వస్తున్నది అని అర్చకులు తెలిపారు. దీపారాధన భజన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. దీనిలో భాగంగానే శ్రావణమాసం 13వ రోజు మంగళవారం రాత్రి ఆలయంలో శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామికి ప్రత్యేక పూజలు అభిషేకాలు అలంకరణ వంటి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి . ఆలయంలో అఖండ దీపారాధన వెలిగించరు.భజన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు , భజన బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



GENERAL NEWS
ప్రజావీక్షణం దినపత్రిక
26 బుధవారం ఆగస్టు 2026
12
www.prajaveekshanam.in

# జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తుల అరెస్టు.

## రూ.18,500 నగదు, 52 పేకముక్కలు, 4 సెల్‌ఫోన్లు స్వాధీనం..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ లో విశ్వసనీయ సమాచారం మేరకు కాగజ్‌నగర్ పట్టణంలోని ఆదర్శనగర్, బాలాజీనగర్ సబ్‌స్టేషన్ ప్రాంతంలో జూదం నిర్వహిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో జూదం ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి రూ. 18,500 నగదు, 52 పేకముక్కలు, 4 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

**పట్టుబడిన వ్యక్తుల వివరాలు:**

1. ఖాజా సలీం, తండ్రి: జైనులబుద్దీన్, వయస్సు: 36 సంవత్సరాలు, మతం: ముస్లిం, వృత్తి: సబ్‌స్టేషన్ ఆపరేటర్, నివాసం: ఎ.చీశీ.1-14-764, ఎల్లగౌడ్ తోట, కాగజ్‌నగర్. 2. జహీర్ పాషా, తండ్రి: అబ్దుల్ నజీర్, వయస్సు: 28 సంవత్సరాలు, మతం: ముస్లిం, వృత్తి: చికెన్ షాప్, నివాసం: ఎ.చీశీ.2-5-251, అన్వర్ స్కూల్ ఏరియా, కాగజ్‌నగర్. 3. నహీద్ అహ్మద్, తండ్రి: అబ్దుల్ సత్తార్, వయస్సు: 32 సంవత్సరాలు, మతం: ముస్లిం, వృత్తి: ఆటో డ్రైవర్, నివాసం: 14వ వార్డు, కౌసర్ నగర్, కాగజ్‌నగర్. 4. అమ్జద్ ఖాన్, తండ్రి: గౌస్ ఖాన్, వయస్సు: 35 సంవత్సరాలు, మతం: ముస్లిం, వృత్తి: మెకానిక్, నివాసం: క్వార్టర్ నం. 39, బొరిగాం, కాగజ్‌నగర్. 5. నిసార్ బేగ్, తండ్రి: తాజ్ బేగ్, వయస్సు: 30 సంవత్సరాలు, మతం: ముస్లిం, వృత్తి: చికెన్ షాప్, నివాసం: ఓల్డ్ కాలనీ, కాగజ్‌నగర్.



**స్వాధీనం చేసుకున్న వస్తువులు:**

నగదు: రూ. 18,500/- పేకముక్కలు: 52. సెల్‌ఫోన్లు: 4. దాడి నిర్వహించిన ప్రదేశం: సబ్‌స్టేషన్, ఆదర్శనగర్, బాలాజీనగర్, కాగజ్‌నగర్. ఈ ఘటనకు సంబంధించి జూద నిరోధక చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి, తదుపరి దర్యాప్తు చేపట్టారు. కాగజ్‌నగర్ పట్టణంలో జూదం, ఇతర అసాంఘిక మరియు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని పోలీసులు కోరారు.

# జీలుగుమిల్లిలో ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం విజయవంతం!

**జీలుగుమిల్లి ఆగస్టు 25:(ప్రజా వీక్షణం)**

ఏలూరు జిల్లా జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించినట్లు డాక్టర్ మణికంఠేశ్వరన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్త్రీలలో వచ్చు గర్భకోశ మరియు బ్రెస్ట్ క్యాన్సర్‌ను ప్రథమ దశలోనే గుర్తించి తగిన వైద్య సేవలు అందించడమే ఈ శిబిర ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరానికి సుమారు 150 మంది మహిళలు హాజరై ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ శిబిరంలో భాగంగా మొత్తం 52 మందికి ఎక్స్-రే, 46 మందికి స్కానింగ్, 33 మందికి ఈసీజీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించారు. వీరిలో మరింత మెరుగైన వైద్యం అవసరమని గుర్తించిన 12 మందిని తదుపరి పరీక్షల కోసం ఏలూరు ఆశ్రమ హాస్పిటల్‌కు పంపించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్, సీహెచ్‌వో శ్రీనివాసరాజు, పీహెచ్‌ఎన్ నాగమణి, హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు మరియు ఆశ్రమ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.



# మిలాద్-ఉన్-నబీ పండుగ సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు -- జిల్లా ఎస్పీ నితికా పంత్

## ఊరేగింపులు, ర్యాలీల్లో విద్వేష ప్రసంగాలు చేస్తే కఠిన చర్యలు తప్పవు..

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 25 (ప్రజా వీక్షణం న్యూస్)**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో మిలాద్-ఉన్-నబీ పండుగను శాంతియుత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు. మిలాద్-ఉన్-నబీ సందర్భంగా జిల్లాలోని మసీదులు, ప్రార్థనా మందిరాలు, ప్రధాన కూడళ్లు, సున్నితమైన ప్రాంతాలు, ప్రార్థనా స్థలాలు, అలాగే ఊరేగింపులు, ర్యాలీలు మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాల్లో పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణంలో సుమారు 250 మంది పోలీస్ సిబ్బందితో, ఆసిఫాబాద్ పట్టణంలో సుమారు 70 మంది పోలీస్ సిబ్బందితో, కెరమెరి మండల కేంద్రంలో సుమారు 50 మంది పోలీస్ సిబ్బందితోలి ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. అదనంగా, అవసరమైన ప్రాంతాల్లో పెట్రోలింగ్, మొబైల్ పార్టీలను ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. పండుగ సందర్భంగా ఊరేగింపులు, ర్యాలీలు మరియు ఇతర కార్యక్రమాల్లో ఎవరైనా విద్వేషపూరిత ప్రసంగాలు చేయడం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడటం వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని ఎస్పీ స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు, ముఖ్యంగా యువత పండుగ సందర్భంగా సంయమనం పాటించాలని, ఎలాంటి వివాదాలకు, ఘర్షణలకు లేదా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడవద్దని ఎస్పీ సూచించారు. ఊరేగింపులు, ర్యాలీల సమయంలో పోలీస్ అధికారులు మరియు సిబ్బంది ఇచ్చే సూచనలు, నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని కోరారు.

**సోషల్ మీడియాపై ప్రత్యేక నిఘా**



మిలాద్-ఉన్-నబీ సందర్భంగా సోషల్ మీడియాలో వదంతులు, తప్పుడు సమాచారం, విద్వేషపూరిత పోస్టులు, అభ్యంతరకరమైన వీడియోలు, ఫోటోలు లేదా సందేశాలను ప్రచారం చేయవద్దని ఎస్పీ ప్రజలకు సూచించారు. ఇతరుల నుంచి వచ్చిన అనుమానాస్పద లేదా విద్వేషపూరిత సమాచారాన్ని ఫార్వర్డ్ చేయకుండా, వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. సోషల్ మీడియా వేదికలపై శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులు, మత విద్వేషాలను రెచ్చగొట్టే సందేశాలు మరియు అభ్యంతరకరమైన కంటెంట్‌పై పోలీస్ శాఖ నిఘా కొనసా గిస్తుందని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

**మత పెద్దలు, ప్రజాప్రతినిధులు సహకరించాలి**

మిలాద్-ఉన్-నబీ పండుగను శాంతియు తంగా నిర్వహించడంలో మత పెద్దలు, ప్రజాప్రతినిధులు, మిలాద్ కమిటీ సభ్యులు, యువత మరియు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు. ప్రతి ఒక్కరూ సోదరభావం, శాంతి, సామరస్యాన్ని కాపాడుతూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని, ఇతర మతాల మనోభావాలను గౌరవించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా అనుమానాస్పద పరిస్థితులు, వివాదాస్పద ఘటనలు లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలు గుర్తించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మిలాద్-ఉన్-నబీ పండుగను ప్రశాంతంగా, సోదరభావంతో నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ అన్ని విధాలా సిద్ధంగా ఉందని, ప్రజల సహకారంతో పండుగను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ నితికా పంత్ తెలిపారు.

# బ్యాంకర్లు రుణ లక్ష్యాలను సాధించాలి..

## జిల్లా కలెక్టర్ కె.హరిత..

**సిర్పూర్ కాగజ్ నగర్ ప్రతినిధి :ఆగస్టు 25 (ప్రజావీ క్షణం న్యూస్ )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని బ్యాంకర్లు అర్హులైన వారికి నిబంధనల ప్రకారం రుణాలు అందించి రుణ లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం. డేవిడ్ తో కలిసి వివిధ బ్యాంకుల మేనేజర్లు, అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు వారికి నిర్దేశించిన రుణా లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ప్రక్రియ పూర్తి చేసి, రికవరీ చేసి నూతన రుణాలు అందించాలని, ఆర్థికంగా బలోపేతం చెందేందుకు ప్రోత్సహించాలని తెలిపారు. జిల్లాలో 8 వేల 163 స్వయం సహాయక సంఘాలు ఉన్నాయని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్ లో వ్యవసాయ రుణాలను 100 శాతం అందించాలని, ప్రధానమంత్రి స్వ నిధిలో భాగంగా అర్హులైన వారికి రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. పి.ఎం.ఎఫ్.ఎం.ఈ. క్రింద అర్హులైన మహిళ సంఘాల సభ్యులకు రుణాలు అందించాలని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద జిల్లాలో 341 లబ్ధిదారులకు రుణాలు అందించడం జరిగిందని, మిగతా 143 దరఖాస్తులను పరిశీలించి రుణాలను అందించాలని తెలిపారు. ప్రధానమంత్రి ముద్ర పథకం క్రింద రుణాలు చిరు వ్యాపారులకు ఆర్థిక చేయూత అందించాలని, ఎస్.సి., ఎస్.టి. నిరుద్యోగ యువతీ యువకులకు నిబంధనల ప్రకారం రుణ సదుపాయం కల్పించాలని తెలిపారు. బ్యాంకర్లు వ్యవసాయ, గృహ నిర్మాణ, విద్య సంబంధిత రుణాలు అందించడంలో నిర్లక్ష్యం వహించకూడదని, రుణాల జారీలో జాగ్రత్త వహిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జనార్దన్, నాబార్డ్ జి.ఎం. వీరభద్రుడు, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ జనరల్ మేనేజర్లు, మేనేజర్లు, డి.పి.ఎం., ఎ.పి.ఎం.లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నందిగామలో ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు...

## బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా 18 తీర్మానాలు ఆమోదం

**నందిగామ, ఆగస్టు 25 (ప్రజా వీక్షణం):**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ ఏసీ హాల్‌లో బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో బీపీ మండల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ, క్రిస్టియన్ సంఘాల నాయకులు, మేధావులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఫోరమ్ ఫర్ డెమోక్రసీ ఫౌండర్ అండ్ చైర్మన్ కురకంటి హనుమంతరావు, ఏపీ కన్వీనర్ బ్రహ్మశ్రీ డాక్టర్ కొత్తపల్లి సత్యనారాయణ ఈ కార్యక్రమానికి నిర్వాహకులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ డీజీపీ, ఐబ్సఫ్ నేషనల్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. పూర్ణచంద్రరావు మరియు లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రిటైర్డ్ ఐఏఎస్ జి. విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వారు మాట్లాడుతూ, చట్టసభల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, ఎంపీలుగా జరుగుతున్న నష్టాన్ని స్క్రీన్ ద్వారా గణాంకాల సహితంగా వివరించారు. "ఓటు – వాటా – అధికారం – సకల జన పాలన" అనే దిశగా బహుజనులు ఉద్యమించాలని, ఓట్లలో మన సంఖ్య కనిపిస్తున్నప్పుడు అధికారంలో ఎందుకు కనిపించదని ప్రశ్నించారు. బీసీ కులాలకు ఇప్పటివరకు తగిన ప్రాతినిధ్యం లేకపోవడాన్ని ప్రస్తావిస్తూ... కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ, సంచార జాతులు, చిన్న వృత్తుల కులాలు మరియు అత్యంత వెనుకబడిన వర్గాలకు రాజకీయ పార్టీల టికెట్లలో మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కర్పూరి ఠాకూర్ ఆలోచనల స్ఫూర్తితో వెనుకబడిన వారిలోనూ మరింత వెనుకబడిన వారిని గుర్తించాలని, పెద్ద బీసీ కులాలు చిన్న బీసీ కులాలకు నాయకత్వం వహించాలని, బీసీల్లోని చివరి వ్యక్తికి కూడా ఎమ్మెల్యే పదవి దక్కేలా లక్ష్యంతో పనిచేయాలని ఈ సభ స్పష్టం చేసింది. బహుజనులకు రాజ్యాధికారం సాధించే దిశగా మొత్తం 18 తీర్మానాలను ప్రవేశపెట్టి, వాటిని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో బీసీ చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు లాక వెంగళరావు యాదవ్, రాష్ట్ర బీసీ సంఘం నాయకులు అంగడాల పూర్ణచంద్రరావు, బీపీ మండల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు, ఎర్ర గొర్ల రామారావు (రిటైర్డ్ ఏఎస్ఐ, బీసీ నాయకులు), అడ్వకేట్ నందిగామ దేవ్ చంద్రశేఖర్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ నాయకులు పిల్లి జయరాజు, కొత్తపల్లి సుందర్, షేక్ పాషా నూర్ భాషా, షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా అంగడాల పూర్ణచంద్రరావు చేతుల మీదుగా నందిగామకు చెందిన దామాల కిషోర్ రూపొందించిన 'జై భీమ్' పత్రిక ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మరియు సుమారుగా 250 మందికి పైగా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# నందిగామలో ఘనంగా మిలాద్-ఉన్-నబీ వేడుకల సన్నాహాలు! ఆగస్టు 26న జామా మస్జిద్ నుండి భారీ జులూస్.

**నందిగామ ఆగస్టు 25(ప్రజా వీక్షణం)**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలో జామా మసీద్ ముతవల్లి ముస్లిం సోదర సోదరీమణులకు ఈద్ మిలాద్ ఉన్ నబీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా (స.అ) జన్మదిన వేడుకలు జష్నే ఈద్ మిలాదున్నబీ ను పురస్కరించుకొని నందిగామలో ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు నందిగామ జామా మస్జిద్ ముతవల్లి మరియు మతపెద్దల ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక విడుదల చేశారు. ఆగస్టు 26, 2026 బుధవారం ఉదయం 9:00 గంటలకు నందిగామ జామా మస్జిద్ నుండి జులూసే ముస్తఫా (శోభాయాత్ర) అత్యంత షానోషౌకత్ తో ప్రారంభమవుతుందని ముతవల్లి తెలిపారు. ఈ జులూస్ లో పాల్గొని ప్రవక్తపై దరూద్, సలామ్ లు పఠించి, దువా చేసి విజయవంతం చేయాలని ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. అనంతరం లంగర్ షరీఫ్ (ఖానే కి దావత్) ఏర్పాటు చేయడం జరిగిందని, ఇందులో పురుషులకు జామా మస్జిద్ లోనూ, మహిళలకు మదర్సా మదీనతుల్ ఉలూమ్ ఖ్వాజా గరీబ్ నవాజ్ లోనూ ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కావున తమామ్ ఆలమే ఇస్లాం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ వేడుకను జయప్రదం చేయాలని జామా మస్జిద్ ముతవల్లి మరియు మత పెద్దలు నందిగామ వారు కోరారు.







Printed & published owned by K.SRAVAN KUMAR. Printed Published RK PRINTING PRESS at 6-1-948 Boyawada Street Nalgonda.Pin : 508001. Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. RNI.NO.APTEL/2009/29433.(CELL ) 9866330400 prajaveekshanam@gmail.com